

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## చిత్తూరు తిరుపతి

మంగళవారం 24 జూన్ 2025

పేజీలు 10


## శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే

# పీఏ బాగోతం








**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వైయస్సార్ పార్టీ పరిపాలనలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పీఏ చల్లపాలెం గుణశేఖర్ రెడ్డి అఘాయిత్యాలు. దౌర్జన్యాలు. అక్రమాలు, అక్రమ వసూళ్లు, భూకబ్జాలు, దొంగ పట్టాలు సృష్టించి విక్రయాలు. వంటి కార్యక్రమాలు చట్ట వ్యతిరేకంగా ఐదు సంవత్సరాలు వైయస్సార్‌పార్టీ పరిపాలనలో కొనసాగించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం అన్ని డిపార్ట్మెంట్లు తన జేబు సంస్థ లాగా చేసుకొని అవినీతి అక్రమాలకు తెరలేపారు. వైయస్సార్ పార్టీ కార్యాలయంకి వచ్చిన ప్రతి ఒక్కరిని అప్పులు అడగడం తీసుకోవడం ఎగ్గొట్టడం ఆయన తంతుగా మారింది. చాలా మందికి చెక్కులు ఇచ్చి డబ్బులు సకాలంలో ఇవ్వకుండా చెక్‌బౌన్స్‌లు కూడా ఉన్నాయి. శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ పిచ్చాటూరు రోడ్డు ఇరువైపులా రోడ్డు పోరంబోకు కబ్జాలు అక్రమ వసూళ్లు. శ్రీకాళహస్తి మండలం జగనన్న ఊరుందూరు లేఅవుట్ 150 కోట్లు అవినీతి. రాజీవ్ నగర్ జగనన్న లేఅవుట్ అక్రమ వసూళ్లు పాల్పడి లక్షల రూపాయలు కాజేశాడు. శ్రీకాళహస్తిటెంపుల్ ఉద్యోగి ప్రేమ్‌కుమార్ సూసైడ్‌కు టీచర్ గుణశేఖర్ రెడ్డి కారణమని తెలుస్తున్నది. శివనాధపురం రోడ్డు పక్కన కరెంట్ డిపార్ట్మెంట్ ఉద్యోగి రూ.10లక్షలు విలువ చేసే రేకుల ఇల్లు కూలగొట్టి ఇతర ప్రాంతాల వారికి విక్రయించాడు. శ్రీకాళహస్తి పట్టణంలో పాస్టర్లుకు రాజీవ్‌నగర్‌లో దొంగ పట్టాలు ఇచ్చి నమ్మబలికి ఓట్లు వేసుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణం వైయస్సార్ పార్టీ కార్యాలయం కేంద్రంగా దొంగ పట్టాలు సృష్టించి ఇతర ప్రాంతాల వారికి విక్రయించి లక్షల రూపాయలు దండుకోవడం జరిగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పలుకుబడి మిగతా 8లో

## పీజీఆర్ఎస్ సమస్యల పరిష్కారంపై అలసత్వం వద్దు

### ఇన్‌చార్జ్ కలెక్టర్ జి.విద్యాధరి

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని ఇన్‌చార్జ్ కలెక్టర్ జి.విద్యాధరి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గ్రీవెన్స్‌హాల్‌నందు కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఇన్‌చార్జ్ కలెక్టర్ జి.విద్యాధరితో పాటు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో డీఆర్ఓ మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్లు అనుపమ, విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ మిగతా 2లో



## తిరుపతిలో ఇష్టారాజ్యంగా

# లింగ నిర్ధారణ పరీక్షలు

**ప్రైవేటు ప్రాక్టీషనర్‌తో పరీక్షలు.. లక్షల్లో సంపాదన**

**మూడో కంటికి తెలియకుండా డాక్టర్ల రెఫరెన్స్‌లు**

**అన్నీ తెలిసినా చూసి చూడనట్టు జిల్లా అధికారులు**

**మామూళ్ల మత్తులో ఉన్నతాధికారులు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పవిత్ర పుణ్య క్షేత్రంలో లెక్కకుమించిన అక్రమాలు మితిమీరిన ధనార్జనతో పలు హాస్పిటల్స్, స్కానింగ్ సెంటర్లు, డయాగ్నోస్ సెంటర్లు ఇష్టారాజ్యంగా రాజ్యమేలుతున్నాయి. డబ్బే ప్రధాన కారణంగా మనుషుల ప్రాణాలతో మిగతా 8లో

## రాష్ట్రంలో ప్రజాసమస్యలు గాలికి వదిలేసిన చంద్రబాబు, పవన్

**రాష్ట్రానికి నరేంద్ర మోడీ చేసింది ఏమీలేదు**

**ఏపీ పీసీసీ అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల పక్షాన పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, మిగిలిన పార్టీలు బిజెపికి గులాం చేస్తున్నాయని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్.షర్మిలా రెడ్డి సోమవారం శ్రీకాళహస్తిలో ప్రసంగించారు. శ్రీకాళహస్తిలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. కార్యకర్తలు సమస్యలు తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అరాచక సైకోతనానికి నిదర్శనంగా కొన్ని కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. సత్తెనపల్లిలో ఆయన కారు కింద వ్యక్తి దుర్మరణం ఘటనే నిదర్శనమని షర్మిల ధ్వజమెత్తారు. రాష్ట్రంలో భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డి బల ప్రదర్శన శవరాజకీయాలు కార్యక్రమాలకు అనుమతి ఇవ్వరాదని షర్మిలా రెడ్డి డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా శ్రీకాళహస్తికి విచ్చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డికి శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. శ్రీకాళహస్తి పట్టణం నందిసర్కిల్ నుంచి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలికి కాంగ్రెస్ నాయకులు స్వాగతం మిగతా 2లో






## పలుచోట్ల వైయస్సార్ రైతు భరోసా కేంద్రాలుగా వ్యవసాయ భవనాలు

**సత్యవేడు మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో ఇంకా రైతు భరోసా కేంద్రాలుగా వ్యవసాయ భవనాలు దర్శనమిస్తున్నాయి.రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పలు శాఖల్లో మార్పులు చేర్పులు చోటు చేసుకున్నది. ఇందులో భాగంగానే గత ప్రభుత్వ హయాంలో కొనసాగిన వైయస్సార్ రైతు భరోసా కేంద్రాలుగా కొనసాగిన వ్యవసాయ భవనాల పేర్లను గత సంవత్సరమే ప్రభుత్వం రైతు సేవా కేంద్రాలుగా మారుస్తూ సంబంధిత వ్యవసాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఏడాది గడిచిన వ్యవసాయ భవనాలపై ఇంకా వైయస్సార్ రైతు భరోసా కేంద్రాలుగా నామ పలకలు దర్శనమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నాగలాపురం మండలం కారణి, బయటకోడిమ్బేడు ప్రాంతంలో నిర్మించిన వ్యవసాయ భవనాలు వైయస్సార్ రైతుభరోసా కేంద్రాలుగా నామపలకాలు దర్శనమివ్వడంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి.



## పారిశుద్ధ్యంపై పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక దృష్టి

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** బత్తలవల్లం పంచాయతీ పరిధిలోని రాచకండ్రిగ గ్రామంలో పారిశుధ్యం, పరిశుభ్రతకు సంబంధించి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు పంచాయతీ కార్యదర్శి యూసఫ్ ఖాన్ తెలిపారు. గ్రామం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, కూర్చునే ప్రదేశాల నుండి కాలువల వరకు శుభ్రంగా ఉంచేందుకు గ్రామస్థుల సహకారం అవసరమన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరు వేరుగా తొలగించలని పంచాయతీ సిబ్బందిలకు ఆయన సూచనలు ఇచ్చారు క్రమం తప్పకుండా వ్యర్థాల పారుదల జరిగేలా పంచాయతీ సిబ్బందికి సూచనలు జారీ చేసినట్టు తెలిపారు. పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలమని, అందరూ సహకరించాలని యూసఫ్ ఖాన్ గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు.



## స్కూళ్లు విలీనం చేయొద్దని గ్రామస్తుల నిరసన

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కొలమాసనపల్లి పంచాయతీ, అయ్యంరెడ్డిపల్లి గ్రామస్తులు స్కూళ్లను విలీనం చేయొద్దని పాఠశాల గేటుకు తాళం వేసి నిరసన తెలిపారు. వారి కథనం మేరకు అయ్యం రెడ్డిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 20 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ పాఠశాలను శ్రీరంగరాజపురం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలతో విలీనం చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ రెండు గ్రామాల మధ్య రెండు కిలోమీటర్ల దూరం ఉంది. దారి పొడవునా వాగులు వంకలు దాటుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. గతంలో అనేక సార్లు వర్షాలు పడినప్పుడు వాగులు పొంగి వరద నీరు రోడ్డుపై ప్రవహిం చాయి. ఈ నేపథ్యంలో చిన్న పిల్లలను బడికి ఎలా పంపించాలని అని గ్రామస్తులు ప్రశ్నిస్తు న్నారు. ఇప్పుడున్న పాఠశాలనే కొనసాగించాలని, లేదంటే పిల్లలకు బడి మాన్పించడం తప్ప మరొక దారిలేదంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. పలమనేరు శాసన సభ్యులు అమర్నాథరెడ్డి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పందించి అయ్యంరెడ్డిపల్లి పాఠశాలను కొనసాగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## ఎమ్మెల్యే విజయశ్రీతోనే అభివృద్ధి సాధ్యం

**ఓజిలి, మేజర్‌న్యూస్:** సుపరి పాలనే లక్ష్యంగా ప్రజలకు సంక్షేమం అందించ డమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సాగుతుందని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని సులూరుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం సారథ్యంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గిద్దలూరు ఉదయ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడు తూ గత ప్రభుత్వ హయాంలో చతికిలబడ్డ అభివృద్ధిని మళ్లీ పరుగులు పెట్టించే విధంగా కూటమి పాలన సాగుతుందన్నారు. టీడీపీ అధినేత సీఎం నారా చంద్రబాబునాయుడుతోనే అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు. సులూరుపేట నియోజకవర్గం లో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సారథ్యంలో అభివృద్ధి లక్ష్యంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని కనివిని ఎరిగిన రీతిలో నియోజకవర్గ అభివృద్ధిలో నడుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



## రాష్ట్ర స్థాయి విద్యానికేతన్ ర్యాంకర్లకు ఘనసన్మానం

**వి.కోట, మేజర్‌న్యూస్:** పట్టణంలో ప్రారంభించిన అతి తక్కువరోజుల్లోనే గొప్ప సంచలన విజయాలను సాధిస్తున్న విద్యానికేతన్ ఇటీవల విడుదలైన ఇంటర్ బెటర్మెంట్ ఫలితాలలో సైతం తమసత్తా చాటినసంగతి తెలిసినదే. ఎంపిసి, బైపీసీ, సీఈసీ గ్రూపులలో మండలంలోనే కాక రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధిస్తున్న ఏకైక విద్యాసంస్థ విద్యానికేతన్ అని ఛైర్మన్ డా.ఎస్ ఆర్ దామోదర్ రెడ్డి తెలిపారు. బైపీసీ విభాగంలో 435 మార్కులు సాధించిన ఆయేషా బేగం రాష్ట్రస్థాయి 3వ ర్యాంకు, ఎంపిసిలో 465 మార్కు లు సాధించిన లోధినేహా అలీ ఖాన్ రాష్ట్ర స్థాయి 4వ ర్యాంకు, సీఈసీ విభాగంలో 490 మార్కులతో రాష్ట్రస్థాయి 4ర్యాంకు సాధించిన సమీర్, సీనియర్ విభాగంలో సానియా(986),యస్మిత(980), భావన(980)లను యాజమాన్యం మొమెంటోలతో పాటు నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ రెడ్డి, పురుషోత్తం చౌదరి, హర్షవర్ధన్ , ఏడీ మునిరత్నం, ప్రిన్సిపాల్ సంధ్యారాణి, అడ్మిషన్స్ వింగ్ డైరెక్టర్ తుకారామ్,వైస్ ప్రిన్సిపాల్ రమేష్ బాబు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## పీజీఆర్ఎస్ సమస్యల పరిష్కారంపై అలసత్వం వద్దు

(మొదటిపేజీ తరువాయి)

అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు వాటిని పరిష్కరించే విధంగా పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రజా సమస్యలు గాలికి వదిలేసిన చంద్రబాబు, పవన్

(మొదటిపేజీ తరువాయి)

పలికి బైక్ ర్యాలీతో పట్టణంలో ర్యాలీ చేస్తూ సభ వేదికకు తీసుకువచ్చారు. ర్యాలీలో మార్గంలో వైఎస్ఆర్ విగ్రహానికి పుష్ప మాలలు వేసి నివాళులర్పించారు. విలేకరులు సమావేశంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు పక్షాన పోరాటం చేస్తుంది ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, టిడిపి జనసేన ఎన్డిఏ కూటమిలో చేరి మద్దతు పలుకుతుంటే, మోడీ దత్త పుత్రుడుగా జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. వాళ్ళకి ప్రజా సమస్యలు కన్నా రాష్ట్ర అభివృద్ధి కన్నా మోడీని మోయడమే మిన్నగా మారిందని దుయ్యబట్టారు. రాష్ట్రానికి గత 11 నెలలుగా ప్రధాని నరేంద్ర మోడీ వెన్నుపోటు పొడుస్తుంటే ఈ పార్టీలు మోడీకి గులాం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. జగన్మోహన్ రెడ్డి బెట్టింగ్‌లో ప్రాణాలు పోగొట్టుకున్న వ్యక్తి విగ్రహ ఆవిష్కరణ పేరుతో బల ప్రదక్షిణ చేస్తూ తన కార్యకర్త కారు క్రింద పడి ఓ వ్యక్తి దుర్మరణం చెందిన కనీసం మానవత్వంలేని విధంగా వ్యవహరించి తన సైకోతనాన్ని చాటుకున్నాడని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ఏనాడు బయట కనబడలేదని అధికారం పోగానే డబ్బు విరజల్లుతూ బల ప్రదర్శన పేరిటా శవ రాజకీయాలు చేస్తుంటే ఎందుకు అనుమతులు ఇస్తున్నారని ప్రశ్నించారు. భవిష్యత్తులో రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి బల ప్రదర్శన శవ రాజకీయాలకు అనుమతులు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ కారు క్రింద పడి వ్యక్తి దుర్మరణం చెందిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని షర్మిల రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బాల గురువారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు చేయూత

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పసల జయరాజ్ గోపాల్ అధ్యక్షతన బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ యూఎస్ఏ వారి ఆర్థిక సహాయంతో నాయుడుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నాయుడుపేటలోని శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు ప్రభుత్వ పాఠశాల నందు 1.50 లక్ష వ్యయంతో 33 పెంచీలు స్కూలుకి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ యూఎస్ఏ వారి మరియు నాయుడుపేట రోటరీ క్లబ్ సంయుక్త భాగస్వామ్యతో నాయుడుపేట మరియు చుట్టుపక్క ప్రాంతాలలో అనేక పేద విద్యార్థులకు, వైద్యానికి, ఒంటరి మహిళలకు ఆర్థిక అభివృద్ధికి కుట్టు మిషన్లు, ఇలా అనేక కార్యక్రమాలు చేయడం జరిగింది అదేవిధంగా మా రోటరీ క్లబ్ ప్రధాన ఉద్దేశం విద్య వైద్యం ఒంటరి మహిళ ఆర్థిక అభివృద్ధికి ప్రధాన అంశంగా కృషి చేస్తుందని ఇలాంటి కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పసల జయరాజ్ గోపాల్ తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్ మరియు సిబ్బంది ప్రెసిడెంట్ పసల జయరాజ్ గోపాల్, కార్యదర్శి రామ్మోహన్ ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జయారాజ్ గోపాల్ కార్యదర్శి రామ మోహన్, చంద్రశేఖర్, మునగాల కృష్ణారావు, మునిగిరీష్,శ్యాం సుందర్ యాదవ్, మండల విద్యాశాఖాధికారి మునిరత్నం, ప్రధానోపాధ్యయలు సురేష్, నాగురయ్య, బట్టా సుబ్రమణ్యం, సోమశేఖర్, డా.గోపినాథ్, ఉదయ్ శంకర్, కుసుమ కుమారి, ప్రమీలమ్మ, హరిబాబు, లక్ష్మీ నారాయణ, శంకర్‌లాల్, చంద్రశేఖర్, శ్రీనివాసులు, చంద్రమోహన్, మునిమోహన్ పాల్గొన్నారు.





## అట్టహాసంగా వ్యవసాయ కళాశాల 64వ వార్షికోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారతదేశ వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు అనుగుణంగా జాతీయ విద్యా విధానం 2020 అనుసరించి భారత వ్యవసాయ పరిశోధన మండలి ప్రవేశపెట్టిన సిలబస్ ఆధారంగా వ్యవసాయ విద్యార్థులకు ప్రాక్టికల్ పరిజ్ఞానాన్ని పెంపొందించే విధంగా, విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించే విధంగా విద్యాబోధన జరుగుతోందని తద్వారా వ్యవసాయ రంగానికి వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు తగ్గట్టుగా విద్యాబోధన జరుగుతోందని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంవి.రమణ తెలిపారు. శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల 64 వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లాడుతూ ఈ కళాశాల వ్యవసాయ రంగానికి కావలసినటువంటి మానవ వనరులను అందించడంలో కీలక పాత్ర వహించిందని ఈ కళాశాల ద్వారా ఇప్పటివరకు 5144 బిఎస్సి అగ్రి విద్యార్థులు 1744 పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు 240 పరిశోధన విద్యార్థులు ఈ కళాశాల నుంచి డిగ్రీలు అందుకొని వివిధ సంస్థలలో ఉన్నతమైన స్థానాలలో ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పనిచేస్తూ వ్యవసాయ రంగానికి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి గౌరవ ఉపకులపతి ఎస్వీ వేదిక్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వ్యవసాయ విద్యార్థులు సన్నద్ధులు కావాలని, ముఖ్యంగా వ్యవసాయ రంగంలో స్వయం ఉపాధి అవకాశాలపై దృష్టి సారించి నూతన ఆవిష్కరణలో చేపట్టి వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలు కనుగొనడంలో కీలక పాత్ర వహించాలని విద్యార్థులకు సూచించారు అనంతరం వ్యవసాయ వర్సిటీ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆరో బీన్స్ కమిటీ ప్రవేశపెట్టిన సిలబస్ ఆధారంగా విద్యాబోధనలో సమూలమైన మార్పులు చేపట్టామని తద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ పరిజ్ఞానం పెంపొందించే విధంగా వివిధ నైపుణ్య అభివృద్ధి కోర్సులను కోర్సులను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.ప్రారంభ కార్యక్రమంలో ప్రాంతీయవ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధనా సంచాలకులు డాక్టర్ వి.సుమతి వెటర్నరీ కళాశాల అసోసియేట్ డాక్టర్ జగపతి రామయ్య, కళాశాల బోధన, బోధ నేతల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రైవేటుస్కూల్ బస్సు ఢీకొని క్లీనర్ మృతి




**తడ, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో షార్ బస్టాండ్ సమీపంలో సోమవారం విషాద కరమైన సంఘటన చోటు చేసుకుంది. సూళ్లూరుపేట పురపాలక సంఘంలో ఉన్న టైనీ టాట్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ బస్సులో పొట్ట కూటి కోసం క్లీనర్‌గా పనిచేస్తున్న తడ మండలం బోడిలింగాల పాడు గ్రామానికి చెందిన కొమ్మల చంద్రయ్య (59) బస్సులో క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. డ్రైవర్ సోమవారం బస్సును మలుపు తిప్పుకునే సమయంలో చంద్రయ్య క్రింద పడి పోవడంతో బస్సు చక్రం అతడిపైకి ఎక్కడంతో కాళ్ళు, తలకి బలమైన గాయాలు కావడంతో స్థానికులు చంద్రయ్యను ప్రథమ చికిత్స కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. విషయం తెలుసుకున్న సూళ్లూరుపేట ఎస్సై వి.బ్రహ్మనాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మద్యం షాపులకు పర్మిట్ రూములు కేటాయించాలి

### వైన్ షాపుల యజమానుల సంఘం ప్రతినిధులు



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన ప్రైవేటు మద్యం షాపులకు మద్యం ప్రియులు మద్యం సేవించేందుకు అవసరమగు పర్మిట్ రూములను ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కేటాయించాలని తిరుపతి మద్యంషాపుల యజమానుల సంఘం ప్రతినిధులు కోరారు. ప్రెస్‌క్లబ్లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. తాము లక్షలాది రూపాయలు డిపాజిట్ చేసి లక్కీడిప్ ద్వారా మద్యం షాపుల లైసెన్సు పొందామని, అయితే ఇప్పటివరకు నష్టాల్లోనే మద్యం షాపులను నడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన సమయవేళలను పాటిస్తున్నామని, కొంతమంది రాజకీయ పార్టీల నాయకులు తమపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నారు. మద్యం షాపులు ఒకదానికి ఒకటి దగ్గరలోనే ఉండటం వల్ల మద్యం ప్రియులు ఎక్కడపడితే అక్కడ మద్యం సేవిస్తున్నారని, అందుకు మీమా బాధ్యులం అంటూ ప్రశ్నించారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో మద్యం షాపుల విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసు అన్నారు. మద్యాన్ని ఎమ్మార్పీ ధరలకే విక్రయిస్తున్నామని అయితే కొన్ని రాజకీయ పార్టీల పెద్దలు మద్యం మాఫియా స్కామ్ అంటూ ఆరోపణలు చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కొన్ని మద్యం షాపుల పక్కన మద్యం సేవించేందుకు పర్మిట్ రూముల కోసం రూ.5లక్షలు ప్రభుత్వానికి చెల్లించామని చెప్పారు. వైసిపి నాయకులు మద్యం సేవిస్తున్న వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వ్యాపారుల కడుపు కొట్టవద్దని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి నగరంలో 33 మద్యం షాపులు ఉన్నాయి అని, అన్నీ కూడా ప్రభుత్వా నిబంధనలు ప్రకారమే నడుపుతున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సురేంద్రబాబు నాయుడు, వినాయక చౌదరి, గోపీనాథ్, సుబ్రహ్మణ్యం, సుబ్బా నాయుడు, పలువురు మద్యం షాపుల యజమానులు పాల్గొన్నారు.

## పార్టీ అధ్యక్షుడికి ఘన సన్మానం



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన దువ్వూరు రాజశేఖర్‌రెడ్డిని గ్రామ పార్టీ బాధ్యులు పెద్ద సంఖ్యలో సన్మానించారు. సోమవారం ఉదయం అధ్యక్షులు నివాసంలో కలసి పార్టీ నపాయకులు కార్యకర్తలుపెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తిక్కవరం ఆయకట్టు సంఘం అధ్యక్షులు మందపాటి లింగారెడ్డి, తిక్కవరం సర్పంచ్ సతీష్‌రెడ్డి, ఉపసర్పంచ్ ప్రభాకర్‌యాదవ్, మేకల కుమార్‌యాదవ్, పూడిపర్తి ప్రవీణ్‌రెడ్డి, ఉడతా శ్రీనివాసులు తిక్కవరం, యోగీశ్వరునిపల్లి, ఏరూరు గ్రామాల నుంచి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## చెమిర్తి రహదారిపై తప్పిన పెనుప్రమాదం



**గూడూరు మేజర్‌న్యూస్:** గూడూరు మండలం చెమిర్తి గ్రామ రహదారి వద్ద పెద్ద ప్రమాదం తప్పింది. సోమవారం ఉదయం కలర్ ఫైన్ ఫ్యాక్టరీ నుండి హైడ్రో క్లోరైడ్ యాసిడ్‌తో కర్నూలు వెళ్తున్న లారీకి అగ్ని ప్రమాదం జరగింది. లారీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ అగ్ని ప్రమాదంలో లారీ పూర్తిగా కాలిపోయినట్లు తెలిపారు. సంఘటనా స్థలికి సకాలంలో చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది లారీలో మంటలు అదుపు చేశారు. ట్యాంకర్‌లోని హైడ్రోక్లోరిక్ యాసిడ్‌కు అంటుకుని ఉంటే చుట్టు పక్కల పెద్ద ప్రమాదం జరిగేదని తెలిపారు. మంటలను అదుపు చేసిన పోలీసు, రెవెన్యూ, ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించి చర్యలు తీసుకోవడంపై స్థానికులు అభినందనలు తెలిపారు.

## మా రెవెన్యూ భూమిలో మా గ్రామస్తులకే ఇంటి పట్టాలు మంజూరు చేయండి

### ఇన్‌చార్జి తహశీల్దార్‌కు గ్రామస్తుల వినతి




**చిత్తూరు, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలో గల నల్లరాళ్లపల్లి సమీపంలోని జగనన్న కాలనీలో వేరే పంచాయతీ గ్రామ ప్రజలకు ఇంటి పట్టాలు మంజూరు చేస్తారని తెలియడంతో మేజర్‌పంచాయతీ ప్రజలు సోమవారం తహశీల్దార్ కార్యాలయాన్ని చుట్టుముట్టారు. సుమారు 600 కుటుంబాలు ఉన్న గత ప్రభుత్వం కొంతమందికే ఇంటి స్థలాలు మంజూరు చేశాయన్నారు. కూటమి ప్రభుత్వంలో నైనా ఇంటి స్థలాలు ఇస్తారని ఎదురు చూస్తుండగా.. మరో రెవెన్యూ పరిధిలో ఉన్న గ్రామ ప్రజలకు మంజూరు చేయడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే అర్హత ఉన్న మా గ్రామస్తులకు కచ్చితంగా ఇంటి పట్టాలు ఇస్తామని చెప్పిన హామీ మేరకు మా రెవెన్యూలో మా గ్రామస్తులకే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని దీనిపై ప్రజా ప్రతినిధులను కలిసి వినతి పత్రాలు కూడా ఇచ్చాన్నారు. వారు కూడా అర్హత ఉన్న మీ అందరికీ కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుందని, మీ ప్రాంతంలో మీకు తప్ప వేరే ఎవరికీ ఇచ్చేందుకు తాము కూడా అంగీకరించమన్నారు. తహశీల్దార్‌గా మా రెవెన్యూ పరిధిలోని గ్రామస్తులకు న్యాయం చేసి తక్షణం పట్టాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు ఇన్‌చార్జి తహశీల్దార్ తులసీ రామ్‌కు వినతిపత్రం సమర్పించారు. దీనికి సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ మీ గ్రామంలో తమ సిబ్బంది ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన చేయించి అర్హత ఉన్న వారందరికీ అక్కడ ఇంటి పట్టాలు ఇచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి :ఈస్ట్ సీఐ



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఈస్ట్ సిఐ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీనివాసులు నేతృత్వంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలువురు ఫిర్యాదుదారులు అర్జీదారులు తమ సమస్యలను సిఐకి విన్నవించుకున్నారు. సీఐ అర్జీలను సంబంధిత ఏరియాల సబ్ ఇన్స్పెక్టర్‌లకు పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం సిఐ శ్రీనివాసులు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు ఎవరైనా ఓటిపి పాస్వర్డ్ చెప్పమని నమ్మబలికిస్తే అలాంటి వారికి ఓటిపి తెలపరాదని సూచించారు. ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో ఎవరైనా తచ్చాడుతూ ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో ఎవరైనా మద్యం సేవిస్తూ పట్టుపడితే అలాంటి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పుంగనూరు శాసనసభ్యులు రైతుల గురించి మాట్లాడిన తీరు హాస్యాస్పదం

### టీడీపీ నాయకులు మధు సుధన్ రాయల్

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం రైతుల గురించి మాట్లాడిన మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని టిడిపి సీనియర్ నాయకులు మధుసూదన్ రాయల్ సోమవారం విలేకరులతో అన్నారు ఆయన మాట్లాడుతూగత ప్రభుత్వ పరిపాలనలో పుంగనూరు నియోజకవర్గంలోని నేతిగుట్ల పల్లి ఆవులపల్లె రిజర్వాయర్ లోభూములు కోల్పోయిన రైతు లకు నష్ట పరిహారం కట్టివకుండా ప్రాజెక్టు పనులు చేపట్టిన ఘనత వైఎస్సార్ సిపి ప్రభుత్వం కాదా అని శాసనసభ్యులు మామిడి రైతుల నష్ట పరిహారం గురించి మాట్లాడారు అదే మామిడి రైతులకు మీకు సొంతంగా ఉన్న పల్పి ఫ్యాక్టరీలలో ప్రభుత్వం ప్రకటించిన 8రూ.ధరతో కలిపి మీరు మరో 2రూ.చేర్చి ఎందుకు ఇవ్వకూడదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో వరి రైతులకు 84,724 మందికి ధాన్యం బకాయిలు 1647 కోట్ల రూపాయల్లో పెండింగ్ పెడితే మా కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే మొదటి విడత వెయ్యి కోట్లు రెండవ విడతలో 647 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### యువత పోరులో వాకాటి అశ్విన్ రెడ్డి, మాచిరెడ్డి సుధీర్ రెడ్డి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల వేళ యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని చిట్టమూరు మండలానికి చెందిన ఆ పార్టీ గూడూరు నియోజకవర్గ కల్చరల్ వింగ్ అధ్యక్షులు వాకాటి అశ్విన్ రెడ్డి,నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మాచిరెడ్డి సుధీర్ కుమార్ రెడ్డిలు డిమాండ్ చేశారు. సోమవారం వైయస్సార్సీపి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద యువతకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాలు, శాంతియుత నిరసన కార్యక్రమానికి చిట్టమూరు మండలం, గూడూరు నియోజకవర్గం నుండి వాకాటి, మాచిరెడ్డిల ఆధ్వర్యంలో వందలాదిగా యువత తరలి వెళ్లారు. మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ అధికారంలోకి రాగానే 20లక్షల ఉద్యోగాలు ఇస్తామని, ఉద్యోగాలు కల్పించకపోతే రూ.3వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీ సంవత్సమైనా నెరవేర్చలేదన్నారు. ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవెన బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేర్చక పోగా ఉన్న ఉద్యోగాలను కూడా పీకేయడం దారుణమన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు, దాడులకు పాల్పడుతుండడం హేయమైన చర్య అని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో రాబోయే కాలంలో యువత, నిరుద్యోగులతో నిరసన, ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరవాక సచివాలయ మాజీ కన్వీనర్ యల్లా చెంచు పుట్టబాబు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.




# జూలై 06 నుండి 09వ తేదీ వరకు శ్రీ కపిలేశ్వరాలయంలో పవిత్రోత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో జూలై 06 నుండి 09వ తేదీ వరకు మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. ఇందుకోసం జూలై 06న సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ నిర్వహిస్తారు. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా శైవాగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా జూలై 07న మొదటిరోజు ఉదయం ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం, సాయంత్రం కలశపూజ, హెూమం, పవిత్ర ప్రతిష్ఠ నిర్వహిస్తారు. జూలై 08న రెండో రోజు ఉదయం గ్రంథి పవిత్ర సమర్పణ, సాయంత్రం యాగశాలపూజ, హెూమం చేపడతారు. జూలై 09న ఉదయం మహాపూర్ణాహుతి, కలశోద్వాసన, పవిత్ర సమర్పణ నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు పంచమూర్తులైన శ్రీ కపిలేశ్వరస్వామి, శ్రీ కామాక్షి అమ్మవారు, శ్రీ విఘ్నేశ్వరస్వామి, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ చండికేశ్వరస్వామివార్లు పుర వీధుల్లో విహరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ఒలింపిక్ డే



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సోమవారం అంతర్జాతీయ ఒలింపిక్ డేని పురస్కరించుకుని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నుంచి మహతి ఆడిటోరియం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప విద్యాశాఖ అధికారి కె. బాలాజి, గౌరవ అతిదిగా తిరుపతి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్, ప్రత్యేక ఆహ్వానితులుగా డిఎస్డిఓ ఎన్. శశిధర్ ఒలంపిక్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం తిరుపతి ఒలంపిక్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ ఒలంపిక్ ర్యాలీ నందు దాదాపు 1000 మంది క్రీడా సంఘాలు, క్రీడాకారులు, కోచులు వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎలమంచిలి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ కోశాధికారి సాయికుమార్, ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, ఫుట్బాల్ సంఘం రెడ్డప్ప, మునయ్య, కరాటే సంఘం, రత్నాకర్, రెజ్లింగ్ కార్యదర్శి ఉదయ్, జన అకాడమీ కిరణ్, బాడీ బిల్డింగ్ సంఘ ప్రతినిధి బద్రి, డీఎస్సీ కోచ్ లు గోపి, వినోద్, ఇందూజ, ఆది, ప్రేమ్ నాథ్, సాయి సుమతి, హరి పీటీలు పి.డి లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీ మ్యూజియం అభివృద్ధి పనులపై సమీక్ష

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర మ్యూజియం అభివృద్ధి పనులపై టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి సోమవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చీఫ్ మ్యూజియం ఆఫీసర్ (ఇన్‌చార్జ్) సోమన్ నారాయణ ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అదనపు ఈవోకు మ్యూజియంలో ప్రస్తుత అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా అదనపు ఈఓ మాట్లాడుతూ మ్యూజియాన్ని ప్రపంచ స్థాయి వస్తు ప్రదర్శనశాలగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. భద్రతా పరంగా తీదుకోవలసిన సమగ్ర చర్యలు, ఆధునిక సాంకేతికత ఆధారంగా సీసీ కెమెరాలు, హెడ్ కౌంట్ సెన్సార్లు, గార్డులు, గైడులు, తదితరాలను ఏర్పాటు చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. మ్యూజియం ప్రాంగణంలో అభిప్రాయ సేకరణ కోసం ఫీడ్‌బ్యాక్ కియోస్క్‌ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఆయన మ్యూజియం తెరిచే సమయం, టికెట్ ధర, కళాఖండాల సంరక్షణ గది, అధికారిక సెల్ఫీ పాయింట్ తదితర అంశాలపై కూడా సమీక్ష నిర్వహించారు. నిర్మాణ దశలో ఉన్న అన్ని పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో టీటీడీ సీఈ సత్య నారాయణ, ట్రాన్స్‌పోర్ట్ జీఎం శేషారెడ్డి, మ్యూజియం క్యూరేటర్ శివకుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

**– నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 10 వినతులు అందినట్లు నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ తెలిపారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. గతవారం అందిన వినతుల పరిష్కారంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంహెచ్వో డా లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** వాహన దారులు నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవంటూ సీఐ బాబి హెచ్చరికలు జారీ చేశారు. నాయుడుపేట పట్టణంలోని పలు ప్రధాన కూడళ్ల వద్ద సోమవారం సాయంత్రం ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. నంబర్‌ప్లేట్లు లేని, సక్రమంగా రికార్డులు లేని బైక్‌లు, ఆటోలపై అపరాధ రుసుము విధించారు. ఈ సందర్భంగా సీఐ బాబి మాట్లాడుతూ వాహనాలను మద్యం సేవించి నడిపితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది ఉండదన్నారు. రెండు రోజుల పాటు ముమ్మరంగా తనిఖీలు చేపట్టి మద్యం తాగి వాహనాలు నడుపుతున్న పదిమందిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి లక్షరూపాయల వరకు అపరాధ రుసుము విధించామన్నారు. అదేవిధంగా తరచూ పట్టణంలో వాహనాల తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. సక్రమంగా రికార్డులు లేకపోయినా, మైనర్లు వాహనాలు నడుపుతున్నా వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఆటోల వారు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో వన్‌వేలు సైతం ఏర్పాటు చేసి ఉన్నామన్నారు. అదేవిధంగా బజారు వీధి, వెల్‌కమ్ సెంటర్, దర్గా వీధి, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో వాహనాలను క్రమ పద్ధతిలో ఉంచుకునేలా సూచనలు చేసి ఉన్నామని సీఐ వెల్లడించారు. పట్టణంలోకి వచ్చే పార్సిల్ లారీలు జనసంచారం ఉండే ప్రాంతాల్లో వెళ్లకూడదని వారు ఉదయం, రాత్రి సమయాల్లో మాత్రమే సరుకులు సరఫరా చేయాలని సీఐ సూచించారు.

# కలుషిత ఆహారం తిని విద్యార్థినులకు అస్వస్థత

**– హుటాహుటీన ఆసుపత్రికి తరలింపు : ఎమ్మెల్యే పరామర్శ**

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గం విజయపురం మండలం పన్నూరు వద్ద ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పీవీ బాలికల పాఠశాల వసతి గృహంలో సోమవారం మధ్యాహ్నం తిన్న ఆహారం కలుషితం అవడంతో పలువురు బాలికలు అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం నగరి ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న విద్యార్థులను ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పరామర్శించి, వారికి అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు.



# కొండమల్లీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయతీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రం లో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి హారతి పూజతో పాటుఅభిషేక పూజలు చేశారు. సోమవారం కొండమల్లీశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచ ముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## భద్రకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

**వెదురుకుప్పం:** తెలంగాణ రాష్ట్రం వరంగల్ పట్టణంలో వెలసి ఉన్న శ్రీ భద్రకాళి అమ్మవారి యొక్క దేవస్థానమునకు దైవాజ్ఞ రత్న ప్రముఖ జ్యోతిష్యులు రాష్ట్ర నంది అవార్డు గ్రహీత డాక్టర్ చక్రధర్ సిద్ధాంతి సోమవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం చక్రధర్ సిద్ధాంతి మాట్లాడుతూ వరాహి నవరాత్రుల సందర్భంగా అత్యంత శక్తివంతమైనటువంటి దేవత భద్రకాళి అమ్మవారిని అన్నారు. కోరిన కోర్కెలు తీర్చే జగత్ జనని అని దేశంలో ఉన్నటువంటి శక్తిపీఠాలలో సమానమైనటువంటి శక్తి కలిగిన దేవాలయం అని పేర్కొన్నారు. అనంతరం ఆలయ కార్య నిర్వహకులు చక్రధర సిద్ధాంతి సమర్పించిన పట్టు వస్త్రాలను అమ్మవారికి అలంకరించి, దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.



# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని కలిసిన టీడీపీ నేతలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** విజయవాడ సచివాలయంలో భవనంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని సోమవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు. మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు.





## నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 38 వినతులు

**– అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 38 వినతులు వచ్చాయని అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 11 మంది తమ సమస్యలు తెలుపగా, 27 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. ఎన్.జీ.ఓ. కాలని వద్ద భవనం నిర్మిస్తున్నారని గ్రీన్ మ్యాట్ వేయకపోవడంతో ఇబ్బందులు వస్తున్నాయి పరిష్కరించాలని, యు.డి.ఎస్. ఓవర్ ఫ్లో అరికట్టాలని, డి.ఆర్.మహల్ వద్ద త్రాగునీరు, మురుగు నీరు కలుషితం అవుతున్నాయి పరిష్కరించాలని, తన అనుమతి లేకుండా నా పన్ను లో పేరును తన కొడుకు మార్చుకున్నాడు పరిష్కరించాలని, ఇంటి పన్ను మార్చాలని, దోభీ ఘాట్ నందు మౌలిక వసతులు కల్పించాలని, దోమలు అరికట్టాలని, సాయి విష్ణు లేఔట్ నందు ఆక్రమణలు తొలగించాలని, గంగమ్మ గుడి తూర్పు ముఖమున రావి చెట్టు తొలగించాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## కలెక్టరేట్ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 244 అర్జీలు

**– పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ఆర్జీలకు త్వరితగతిన పరిష్కారం చూపాలి**

**– ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) ద్వారా ప్రజల నుండి అందే ప్రతి అర్జీలకు నాణ్యతగా గడువు లోపు పరిష్కారం చూపాలి**

**– జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు వేసవి దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, త్రాగునీటి సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్లు వచ్చిన అర్జీదారులకు అందించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి అధికారులను ఆదేశించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, శివశంకర్ నాయక్,సుధా రాణి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు :**

రెవెన్యూ -117, పంచాయతీ రాజ్ -25, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ - 9, హోం శాఖ -4, సివిల్ సప్లైస్ -9, స్కూల్ ఎడ్యుకేషన్ -27, డి ఆర్ డి ఏ- 5, విద్యుత్ శాఖ- 1, హార్టికల్చర్ -1, ఏపీఐఐసి -1, ట్రైబల్ వెల్ఫేర్- 1, మెడికల్.ఎడ్యుకేషన్ - 2, సర్వే ల్యాండ్ రికార్డ్స్- 6, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్- 1, విభిన్న ప్రతిభావంతుల శాఖ -1, సచివాలయ శాఖ -1, ఆర్టీసీ -4, జల వనరుల శాఖ -4, పశు సంవర్ధక శాఖ- 1, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ -1, ఆర్ అండ్ బి -1, ఎస్ సి కార్పొరేషన్ ఫైనాన్స్ -1, రూరల్ డెవలప్మెంట్- 1, బి సి వెల్ఫేర్ -1, గనుల శాఖ- 1, మత్స్య శాఖ -3, ఎండోమెంట్- 1 మొత్తం 244 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు వచ్చిన అర్జీల పై దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరైన వివిధ శాఖల అధికారులను డి.ఆర్.ఓ ఆదేశించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయండి

**ఏపీ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్**




**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** పేద మధ్య తరగతి విద్యార్థులు చదువులకు తిరుపతి నగరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తిరుపతి నగరంలో దేవస్థానం వారిచే ఇంటర్మీడియట్ కళాశాలలో ఒకటి పద్మావతి మహిళ జూనియర్ కళాశాల, మరొకటి ఎస్ వి జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థుల కొరకు మాత్రమే ఉన్నాయని, ఆ కళాశాలలో సీట్లు భర్తీ అయిపోయిన తర్వాత, పేద మధ్య తరగతి విద్యార్థులు చదువుకోవడానికి ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలను ఆశ్రయిస్తున్నారని, అయితే ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని, సంబంధిత అధికారులు అవినీతికి పాల్పడిన కాలేజీలపై చర్యలు తీసుకోవడం లేదని, దీంతో తిరుపతిలో పేదవాళ్లు మధ్యతరగతి వాళ్ళు ప్రైవేట్ కార్పొరేట్ ఇంటర్మీడియట్ చదువుకోవాలంటే ఆర్థికంగా అనేక అవస్థలు పడాల్సి వస్తుంది అన్నారు. అదేవిధంగా కార్పొరేట్ ప్రైవేటు స్కూల్లో విద్యార్థులు అడ్మిషన్ పొందాలంటే ముందుగానే 50% ఫీజు చెల్లించాలని, అంతేకాకుండా ఆ స్కూలు యాజమాన్యం వారే విద్యార్థులకు యూనిఫామ్ పుస్తకాలు పేరుతో వేలకు వేలు వసూలు చేస్తున్నారని , స్కూల్ యాజమాన్యం విద్యను అడ్డుపెట్టుకొని ధనార్జన ధ్యేయంగా వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. దీనికి సంబంధించిన జిల్లా విద్యాశాఖ అధికారులు ఎన్ని స్కూలు అనుమతిలో ఉన్నాయి, వాటికి ఆట స్థలం ఉందా లేదా, క్వాలిఫైడ్ టీచర్లు ఉన్నారా లేదా, స్కూల్లకు సంబంధించి విషయాలను మామూలు మత్తులో పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రభుత్వం విద్యార్థులకు తల్లికి వందనం పేరుతో 13 వేల రూపాయలు వేస్తున్నారని, అయితే రెండు వేల రూపాయలని సంబంధిత స్కూలు యాజమాన్యంకు ప్రభుత్వం జమ చేస్తుందని, అయితే ఇక్కడ ప్రైవేట్ స్కూల్లో విద్యార్థుల దగ్గర వేలకు వేలు ఫీజులు వసూలు చేసి మరల విద్యార్థి యొక్క రెండు వేల రూపాయలను ప్రైవేటు స్కూలు యాజమాన్యానికి వేయకుండా, ప్రభుత్వ స్కూల్లో యాజమాన్యానికి మాత్రమే రెండు వేల రూపాయలను జమ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు వెంకటేష్, జ్యోతి ప్రకాష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిటిఈ మెంబర్ సెక్రటరీకి ఏబిఆర్ఎస్ఎం వినతిపత్రం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహాసంఘ్ (ఏబిఆర్ఎస్ఎం) సోమ వారం తిరుపతిలోని టీటీడీ ఎస్ పి డబ్ల్యు పాలిటెక్నిక్ కళాశాలలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటిఈ) మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ రాజీవ్ కుమార్ ను ఏబిఆర్ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ వై.వి రామిరెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ, పాలిటెక్నిక్ కళాశా లల అధ్యాపకులు, విద్యార్థుల వివిధ సమస్యల పై వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల లోని అన్ని అధ్యాపక ఖాళీలను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, యాజమాన్యాలని ఆదేశించాలని,అధ్యాపకులకు కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (సి ఏ ఎస్) ను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులకు ఏఐసిటిఈ నిబంధనలు ప్రకారం జీతాలు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు, పరిశోధనా విద్యార్థులు అందరికీ ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకాన్ని అమలు చేయాలని, ఏఐసిటిఈ ఫెలోషిప్‌లను ఇంజనీరింగ్ లోని అన్ని విభాగాలకు వర్తింపచేయాలని కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ ఫ్యాకల్టీ మాదిరిగా ఏఐసిటిఈ సర్టిఫికేట్ ప్రోగ్రామ్‌లను పొందేందుకు అనుమతించాలన్నారు. ఈ సందర్భంగా సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ ఏఐసిటిఈ లోని సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం, ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాలకు తగిన విధంగా ఉత్తర్వులు ఇచ్చి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ పద్మావతి, ప్రిన్సిపాల్, ఎస్పిడబ్ల్యు పాలిటెక్నిక్ కళాశాల, టిటిడి విద్యా సంస్థల ఏబిఆర్ఎస్ఎం కన్వీనర్, ఏబిఆర్ఎస్ఎం ఇంజనీరింగ్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎన్.సుధాకర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి డా. ఎన్.బాల సుబ్రహ్మణ్యం,ఏబి ఆర్ఎస్ఎం రాష్ట్ర కోశాధికారి ప్రొఫెసర్ ఎం. రాజశేఖర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ జి.వి.రమేష్ బాబు, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షుడు గ్రామ పర్యటన



**శ్రీకాళహస్తిరూరల్ మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్షింతల క్రిష్ణ యాదవ్ యూనిట్ నెంబర్ 3 ఇన్ ఛార్జ్ పుల్లూరు కృష్ణారెడ్డి తో కలిసి యూనిట్ 3 లోని ఏంపేడు ఈంద్ర పల్లి,పాత గుంట, వాగివీడు, ఎల్లంపల్లి, బీవీపురం గ్రామాలలోని గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రతి గ్రామంలో పర్యటించారు గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకుని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు భరోసా కల్పించారు అలాగే ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్లు, తెలుగుదేశం పార్టీ నాయకులని కార్యకర్తలని కలవడం జరిగింది, ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కనకనాచమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

**– ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం**



**కుప్పం, మేజర్ న్యూస్ :** మండలంలోని నాయనూరు పంచాయతీ పెద్దవంక గ్రామంలోని కనకనాచమ్మ దేవాలయాన్ని దేవాదాయ శాఖ అధికారులు, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, అర్చకులు వారికి సాదర స్వాగతం పలికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలోని ప్రధాన ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కనకనాచమ్మ ఆలయ అభివృద్ధిలో భాగంగా దేవాదాయ శాఖ అధికారులు ఆలయాన్ని సందర్శించినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 3.8 కోట్ల రూపాయల మంజూరు చేయడం జరిగిందని, కావున ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనియర్ చంద్రశేఖర్, పంచాయతీ టిడిపి ప్రెసిడెంట్ కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ మురుగేష్, యూనిట్ ఇంచార్జ్ శివకుమార్, నాసప్ప ఇతరులు పాల్గొన్నారు.

## మెమో 524 ని రద్దు చేయాలి

**- విద్యుత్ వినియోగదారుల సంక్షేమ సంఘం నాయకుల డిమాండ్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మెమో నెంబర్ 524 ని రద్దు చేయాలని విద్యుత్ వినియోగదారుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చైతన్య ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్లో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ ఈ ఇస్మాయిల్‌కి ఆ సంఘం సభ్యులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా చైతన్య మీడియాలో మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులపై అభివృద్ధి చార్జీలు రెండు వేల రూపాయలు, సెక్యూరిటీ డిపాజిట్ రూ 200 జూన్ 30 లోపు చెల్లించాలనే మెమో నెంబర్ 524 ని రద్దు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు, శ్రీనివాసమూర్తి, సౌకత్, సహాయకార్యదర్శులు సురేంద్రనాథ్, తిరువన్నకరసులు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** విజయపురం మండలం శ్రీహరి పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల బాషా ఉపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై శ్రీహరిపురం ఆదర్శ పాఠశాలకు హెచ్‌ఎంగా వెళ్లిన వెంకమరాజుకు వ్యాయమ ఉపాధ్యాయులుగా పనిచేసి బదిలీ అయినా లక్ష్మీపతికు సోమవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. హెచ్‌ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో వీరి పాత్ర ప్రశంసనీయం అని పేర్కొన్నారు. పేరెంట్స్ కమిటీ సభ్యులు విద్యార్థులు, ఉపాధ్యాయులు వెంకమరాజు, లక్ష్మీపతి లను ఘనంగా సత్కారించి బహుమతులు అందచేశారు.

## కుప్పంలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**కుప్పం, మేజర్‌న్యూస్:** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా సోమవారం కుప్పం మున్సిపల్ పరిధిలో బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. కాశ్మీర్ కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఎన్నో పోరాటాలు చేశారన్నారు. దేశవ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి తన ప్రాణాలు అర్పించిన గొప్పవ్యక్తి ముఖర్జీ అని బిజెపి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి తులసినాథ్ కోనియాడారు.

## బోయకొండ గంగమ్మ హుండీ ఆదాయం లెక్కింపు



**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు హుండీ లెక్కింపు ద్వారా రూ 86,84,343 లు ఆదాయంగా సమకూరినట్లు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు. సోమవారం ఆలయం లో లెక్కించిన హుండీ ద్వారా నగదు తో పాటు 61.400 గ్రాముల బంగారం, 78.400 గ్రాముల వెండి ఆదాయంగా సమకూరిందన్నారు. అదేవిధంగా రణభేరి గంగమ్మ దేవస్థానం హుండీ ద్వారా రూ 59.250లు ఆదాయంగా వచ్చిందన్నారు. వీటితోపాటు పలు విదేశీ కరెన్సీ భక్తులు కానుకగా వేశారన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ, పోలీసు ,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## మండల వ్యవసాయాధికారిగా మోహన్



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని వ్యవసాయ అధికారిగా మోహన్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేస్తున్న జ్యోతి గారు పుంగనూరుకు బదిలీ అయ్యారు. దీంతో అన్నమయ్య జిల్లా రామసముద్రంలో పనిచేస్తున్న మోహన్ ఇక్కడికి వచ్చారు. గతంలోనూ ఆయనకు మండలంలో పనిచేసిన అనుభవం ఉంది.

## మున్సిపల్ పారిశుద్ధ్యం అవుట్ సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని వర్తింప చేయాలి



**పలమనేరు మేజర్ న్యూస్:** సోమవారం మధ్యాహ్నం పలమనేరు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమావేశం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. సమావేశ ప్రాధాన్యతను కార్మికులకు వివరించారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోరేపల్లి రామచంద్రయ్య, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు, పలమనేరు నియోజకవర్గం సిపిఐ కన్వీనరు సి. చెన్నకేశవులుమాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకాన్ని పారిశుద్ధ్య కార్మికులకు వర్తింప చేయాలని, అవుట్సోర్సింగ్ కార్మికులను పేర్మనెంట్ చేయాలని, పెరిగిన జనాభాకు అనుగుణంగా అదనపు సిబ్బందిని పెంచాలని, కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలని,పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ డిఎలను మంజూరు చేయాలని నూతన పి ఆర్ సి విడుదల చేయాలని, సర్వీస్ పెన్షన్ ఇవ్వాలని, సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని నాయకులు డిమాండ్ చేశారు. సమావేశంలో పలమనేరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసులు, సుందరయ్య, చంద్రప్ప, జయమ్మ, శంకరమ్మ, చంద్రయ్య, సరస్వతి, సత్యబాబు,చిన్నబ్బ, రెడ్డమ్మ పాల్గొన్నారు.

## పాలియిటివ్ కేర్ మీద అవగాహన కార్యక్రమం



**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి శస్త్ర చికిత్స విభాగము పాలియిటివ్ కేర్‌పై అవగాహన సదస్సు జరిగినది. ఈ కార్యక్రమంకు ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ రవి ప్రభు, రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జె రాధా, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏఎస్ కిరీటి, శాస్త్ర చికిత్స విభాగాధిపతి డాక్టర్ కే.రోజారమణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ తిరుపతి ప్రెసిడెంట్ సోము రవికుమార్, అసిస్టెంట్ గవర్నర్ చంద్ర, సీనియర్ రొటేరియన్ దామోదర్, ఎం శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ కే నాగేంద్ర, డాక్టర్ మట్టా పురుషోత్తం, కోరా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డాక్టర్ కె.వి చలపతి, డాక్టర్ కోరా విజయ, సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల నుంచి విభాగాధిపతులు, ప్రొఫెసర్ ,అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమనగా ఎస్వీఆర్ జిజిహెచ్ నందు పాలియేటివ్ కేర్ విభాగం మొదలైందని ఇందులో క్యాన్సర్ బాధితులు ,దీర్ఘకాల సమస్యలతో ఇబ్బంది పడేవారు పడే వారికి కావలసిన చికిత్స అందజేస్తారు. దీనికి తోడు దీర్ఘకాలిక రోగాలతో బాధపడే వారికి వారి ఇంటి దగ్గర ఎటువంటి సేవలు ఈ పాలియేటివ్ కేర్ విభాగంలో అందజేయుచును. డాక్టర్ వికాస్ శంకర్ సర్జికల్ ఆంకాలజీ నిపుణులు మరియు డాక్టర్ రవిశంకర్ మెడికల్ ఆంకాలజీ నిపుణుల, డాక్టర్ చండీప్రియ రేడియేషన్ ఆన్ కాలేజీ నిపుణుల అనుభవాలను సభ్యులతో పంచుకున్నారు. క్యాన్సర్ విభాగంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని త్వరలో అందుబాటులోకి వస్తాయన్నారు. ఓపి నెంబర్ 5 నందు డాక్టర్ ఎం రాఘవేంద్ర, స్టాఫ్ నర్సులు పర్యవేక్షణలో ఉన్నాయని ఇక్కడ వచ్చి శాస్త్ర చికిత్స పొందవచ్చునని తెలిపారు. ఇవన్నీ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ సూచనలు మేరకే జరుగుతున్నాయన్నారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ పి ఏ చంద్ర శేఖరన్, రిటైర్డ్ సూపర్డెంట్ డాక్టర్ టి భారతి వచ్చి కార్యక్రమం గురించి అనుభవాలను వివరించారు.

## వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ పర్యటన

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజగోపాలపురంలో సచివాలయ, మున్సిపల్ సిబ్బందితో కలిసి మున్సిపల్ కమిషనర్ పర్యటించారు. వార్డులోని అన్ని విధులను పరిశీలించి చేపట్టాల్సిన చర్యలపై సిబ్బందికి సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఫజులుల్లా మాట్లాడుతూ వార్డుల్లో నెలకొని ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు చేపడతారన్నారు. ఈ క్రమంలోనే పారిశుద్ధ్యం ప్రత్యేక దృష్టి సారించి సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారన్నా రు. పారిశుద్ధ్యం మెరుగునకు ప్రజలు మున్ని పల్ సిబ్బందికి సహకరించాన్నారు. చెత్తను డ్రైనేజీలు, రోడ్లపై వేయకుండా పారిశుధ్య సిబ్బందికి అందించాలన్నారు. ఇంటి, కుళాయి పనులను సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించాలన్నారు. జూన్ చివరి వరకు వడ్డీ లేకుండా పన్నులు చెల్లింపునకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించడం జరిగిందన్ని దీనిని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# పాఠశాల విలీనం విధానాన్ని విరమించుకోవాలి

**- ఎంఈఓకి అర్జీ అందించిన విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు**

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో తలపెట్టిన పాఠశాల విలీనం విధానాన్ని అమలు చేయడం విరమించుకోవాలని మిజూరు పంచాయతీ,బేరి జంగాలపల్లి గ్రామానికి



చెందిన గ్రామస్తులు విద్యార్థులు,తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. సోమవారం దొరవారిసత్రం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం వద్ద విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు గ్రామస్తులు ఎంఈఓ కి అర్జీని సమర్పించారు,ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామంలో హరిజనవాడలో 65 కుటుంబాలు ఊరులో 15 కుటుంబాలు మొత్తం 80 కుటుంబాలు జీవనం గడుపుతున్నాము, అయితే మా గ్రామంలో ఉన్న పాఠశాలన్ని తొలగించి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న వేలికాడు ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయడం సరికాదని మా పిల్లలు అంత దూరం పోలేరని వర్షాకాలం సమయంలో ఉప్పు కయ్యలు దాటుకొని పోవాలని కాబట్టి అంత దూరం మా పిల్లలు పోలేర ని అర్జీని ఎంఈఓ కి అందజేయడం జరిగింది,ఈ విషయంపై ఎంఈఓ అర్జీని తీసుకొని జిల్లా అధికారుల దృష్టికి తీసుకు పోవడం జరుగుతుందని ఆయన తెలిపారు, మా గ్రామంలో ఉన్న పాఠశాలను తొలగిస్తే మా పిల్లలందరూ బడికి పోలేక డ్రాప్ అవుట్ అవుతారని దీన్ని పరిశీలించాలని చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## డిగ్రీ మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**కుప్పం, మేజర్ న్యూస్:** శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ విడుదల చేసిన మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యా ర్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల చైర్పర్సన్ శాంతా నాగరాజు తెలిపారు. బి.కం నందు ఎం.డి.అజిజునిస 10 పాయిం ట్లుకు గాను - 9.08 పాయింట్స్, వి దివ్యశ్రీ - 9.05 పాయింట్స్, బిబిఏ గ్రూపు నందు ఆర్ దేవర్షిని - 8.86 పాయింట్స్, సి హేమలత- 8.86 పాయింట్స్, ఎస్ యువశ్రీ - 8.52 పాయింట్స్, బీ.ఎస్సీ నందు ఎస్. మాధవి- 8.58 పాయింట్స్, జె.భరత్ - 8.37పాయింట్స్,బీఎస్సీ(సిహెచ్ఇ) నందు ఎల్ గీతిక - 8.58 పాయింట్స్, ఎం.స్వర్ణ - 8.08 పాయింట్స్, బి.సి.ఏ నందు కె. సంధ్య - 8.55 పాయింట్స్, ఎం.ధరణి- 8.36 పాయింట్స్, వి. హేమలత - 8.36 పాయింట్స్ మార్కులతో కళాశాలలో మొదటి స్థానంలో ర్యాంకులు సాధించారని తెలిపారు. అదే విధంగా అడ్వాన్సుడ్ అకౌంటింగ్ నందు 10 కి 10 పాయింట్స్ సాధించారని వారు తెలిపారు. ఈ అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజు, వైస్ చైర్మన్ సాగర్ రాజ్, ప్రీన్సిపాల్ సుధారాణిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జనసంఘ్ 'వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బిజెపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటముని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ జాతీయ వాద నేతలలో ముఖ్యుడు శ్యామ్ ప్రసాద్. 1951 భారతీయ జనసంఘ్ పార్టీని స్థాపించి, దేశంలో 'తొలి హిందూ వాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా గుర్తింపు పొందాడని తెలిపారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ కలకత్తాలో ఉన్నత విద్యాభ్యాసం అభ్యసించి ప్రారంభంలో కాంగ్రెస్ వాది గానే రాజకీయ జీవితం ఆరంభించారు. స్వాతంత్ర్యానికి పూర్వం జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వంలో పరిశ్రమల మంత్రిగా పనిచేశారన్నారు. బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు టి సుబ్రమణ్యం యాదవ్ మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ఒకే దేశం ఒకే చట్టం ఒకే ప్రజా అనే నినాదంతో ఎలుగెత్తి చెప్పారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను గ్రామీణ స్థాయిలో ప్రతి ఒక్క పేదవాడికి అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు ముని గంగిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు టి ఏ ప్రసాద్, కాకిమాను మునిరాజ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ యాదవ్,జిల్లా కార్యదర్శి దీన దయాల్ నాయుడు, సంగీతం దొరస్వామి, మోహనరాజు, దొరస్వామి నాయుడు, ఇందు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ పట్ల కులవివక్ష చూపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** దళిత అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు తీవ్ర అవమానం.. ఇటీవల వెటర్నరీ యూనివర్సిటీలో కుల వివక్షతతో అసిస్టెంట్ ప్రొఫెసర్ రవి వర్మని కించపరిచిన ప్రిన్సిపాల్‌ను తక్షణమే విధులు నుండి తొలగించాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తూ ఉన్నాము, లేనియెడల భారీ ఎత్తున మీ యొక్క కార్యాలయాలు ముందు కూడా ధర్నాకు వెనకాడబోమని హెచ్చరికలు జారీ చేస్తున్నాం మన్నం ప్రేమ కుమార్ ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు వైయస్సార్ విద్యార్థి విభాగం , పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి హెచ్ లోకేష్. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మహేష్ ,వరప్రసాద్, తనూజ్, దినేష్, లిఖిత్, వంశి తదితరులు పాల్గొనడం జరిగింది.

## బదిలీ అయిన సూపర్వైజర్లకు సన్మానం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి సూపర్వైజర్స్‌గా గత ఎనిమిది సంవత్సరాలుగా పనిచేసిన ఫ్యామిలీ శ్యామిని,ఇందిరా,మీనా బదిలీపై నగరికి వెళ్తున్నారు ఈ సందర్భంగా రాస్ వృద్ధాశ్రమం నందు అన్నదానం పండ్లు స్వీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వృద్ధులు ఐసిడిఎస్ మేడం శోభారాణిని మరియు సూపర్వైజర్స్ ని వృద్ధులు పూలమాలలతో, సాలువతో సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రకాష్ వృద్ధులు పాల్గొన్నారు.



## సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలిసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కోదండ పని మొదలియార్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, ముఖ్య కార్య కార్య నిర్వహణ అధికారి బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు ప్రసాద్ రాజు ప్రసాద్, ప్రసాద్ రెడ్డి, సహాయ కార్యదర్శి సుబ్బరాయుడు యాదవ్, కృష్ణ స్వామి రాజు, సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీధి దీపాలకు విశ్రాంతి లేదా



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మండలం పరిధిలో ఉన్న ప్రతి పంచాయతీలోనూ వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉంటుంది. మేజర్ పంచాయతీ మినహా మిగిలిన పంచాయతీలలో 24 గంటలసేపు వీధి దీపాలు వెలుగుతూనే ఉంటుంది. దీని గురించి పట్టించుకునే వారు కరువయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ మాత్రం విద్యుత్తు పొదుపుగా వాడుకోవాలని, సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ మిగిలిపోతుంది అని చెప్తున్నా మండలంలో మాత్రం నిబంధనలకు విరుద్ధంగా మండుతూనే ఉంటుంది. ఇప్పటికైనా జిల్లా మండల స్థాయి అధికారులు స్పందించి వీధి దీపాలకు విశ్రాంతి కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎగువ గూళూరు పాఠశాల విలీనం చేస్తే నిరాహారదీక్ష చేస్తాం



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని తడుకు పంచాయతీకి చెందిన ఎగువ గూళూరు ప్రాథమిక పాఠశాల గత డెబ్బైఐదు సంవత్సరాలుగా కలదు.ఈ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులు కలవు.ఇక్కడ చదివే విద్యార్థులు అందరూ దళితులే,ఇక్కడ 19 మంది విద్యార్థులు చదువుతున్నారు.ఐతే సిరుగురాజు పాలెం పంచాయతీ దిగువ గూళూరు గ్రామానికి విలీనం చేస్తున్నారు.అక్కడ 9 మంది విద్యార్థులు కలరు.ఎగువ గూళూరు గ్రామం నుంచి దిగువ గూళూరు గ్రామానికి వెళ్ళాలంటే చాలా ఇబ్బందులు, కుక్కల బెరదలు కూడా ఎక్కువగా వుంది.ఎగువ గూళూరు ప్రాథమిక పాఠశాల దళిత విద్యార్థులు ఉన్నారు కాబట్టి,ఎగువ గూళూరు లోనే పాఠశాల ఉండాలి.మా ప్రాథమిక పాఠశాలను విలీనం చేస్తే గ్రామ దళితులు,అంబేద్కర్ సంఘాలు,ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో పుత్తూరు ఎం.ఈ.ఓ ఆఫీసు ముందర నిరాహార దీక్ష చేస్తామని సోమవారం పుత్తూరు డిప్యూటీ తహసీల్దార్ కె.అశోక్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య , అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు వి.శ్రీనివాసులు, టి.శంకర్, జి.రాజకుమార్ తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

### - నివాళులు అర్పించిన బిజెపి నేత కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** స్థానిక ఎన్‌విఎస్ కళ్యాణ మండపంలో శ్రీకాళహస్తి మండలం, శ్రీకాళహస్తి పట్టణం, తొట్టంబేడు మండలాల కార్యకర్తలు సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో "నరేంద్ర మోదీ 11 సంవత్సరాలు సుపరిపాలనలో అందించిన సం క్షేమ పథకాలను గురించి జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమాలను బిజెపి నేత రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ , అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి. మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రప్ప, కండ్రిగ ఉమా ఆధ్వర్యంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఘనంగా నిర్వహిం చారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలలువేసి పుష్పాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ.... దేశం కోసం ఆయన చేసిన సేవల్ని కొనియాడారు. దేశం కోసం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగం మరువలేనిదని అన్నారు. ఒకే ప్రధాని.. ఒకే జెండా.. ఒకే చట్టం అనే నినాదంతో జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ గారు దేశం కోసం తన తృణప్రాయంగా ప్రాణాలర్పించారని, జమ్మూ కశ్మీర్ స్వయం ప్రతిపత్తి ఆర్టికల్-370 ను రద్దు కోసం అవిశ్రాంతంగా పోరాడిన ఘనత జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీకే దక్కుతుందని గుర్తుచేశారు. శ్యామ ప్రసాద్ బాటలో నడుస్తూ ప్రధాని నరేంద్ర మోదీ ఆర్టికల్ 370 ని రద్దు చేయడంలో సఫలం అయ్యారన్నారు. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు అనుగుణంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజారం జకంగా పరిపాల కొనసాగిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప, రాష్ట్ర సభ్యులు కండ్రిగ ఉమ, రాష్ట్ర మహిళామోర్చా సెక్ర టరీ శైలజ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, ప్రజ్ఞశ్రీ, అధ్యక్షులు భార్గీత వెంకటేష్, ఆర్ హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, గరికిపాటి రమేష్, కోనేటి అయ్యప్ప, పుణ్యం డిల్లీ, ధర్మయ్య, కునాటి నాగరాజు, పుల్లయ్య నాయుడు, యతీష్,రవి ఆచారి, కుమార్ నాయుడు, రవి తేజ, నాగరాజు, గోపాల్, డిల్లీ, రాజనాల తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న ట్రాఫిక్ పోలీసులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఓ వికలాంగుడికి వీల్ చైర్ అందించి చిత్తూరు ట్రాఫిక్ పోలీసులు మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే...మధురై కు చెందిన మురుగన్(50) అనే వ్యక్తి జీవనోపాధి కోసం గత మూడు సంవత్సరాల క్రితం చిత్తూరుకు వచ్చి ఇక్కడే పని చేసుకుంటూ జీవం సాగించేవారు.అనుకోని ఒక ఆక్సిడెంట్ లో కాలు కోల్పోయాడు. కుటుంబ సభ్యులు అందరిని కోల్పోయి యాచకుడిగా జీవిస్తున్నారు. దీంతో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ జ్యోతి విధి నిర్వహ ణలో ఉన్నప్పుడు వికలాంగుడు ను గమనించి దగ్గరికి వెళ్ళి కొత్త విల్ చైర్ ను ట్రాఫిక్ పోలీసులు తరుపున అందిస్తాం అని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సోమవారం చిత్తూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కార్యాల యంలో ట్రాఫిక్ సిఐ నిత్య బాబు ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ జ్యోతి,రైటర్ మోహన్, ట్రాఫిక్ పోలీసులు కలిసి మురుగన్ కు కొత్త విల్ చైర్ తో సహా వాటర్ బాటిల్, గొడుగు అందించడంతో మురుగన్ సంతోషం వ్యక్తం చేశారు.ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ... ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించడమే మానవత లక్ష్యమని అన్నారు. రూ.12 వేలు విలువచేసే వీల్ చైర్ ను అందించామన్నారు. అధి కారుల దృష్టికి తీసుకువెళ్లి అతనికి ఇంటి స్థలం, ఆధార్ కార్డు వంటి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. దాతలతో మాట్లాడి వారి సహకారంతో మురుగన్ కు అని సౌకర్యాలు కల్పిస్తాం అని తెలియజేశారు.

## ఎస్వీయూ గణాంకశాస్త్ర విభాగంలో సింపోసియా



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాల యం గణాంకాల విభాగం ఈనెల 23 నుండి 29 వరకు "గణాంకాలు, డేటా సైన్స్‌లో స్థిరమైన ఇటీవలి అభివృద్ధి" అనే అంశంపై ఒక వారం సింపోజియంను ప్రారంభించింది. తిరుపతిలోని ఐఐటి విజిటింగ్ ప్రొఫెసర్ ఆచార్య వి.వి.రావు ముఖ్యఅతిథిగా హాజరై సెమీకండక్టర్ తయారీలో గణాంకాలు మరియు డేటా సైన్స్ శక్తిపై కీలక ప్రసంగం చేశారు. యస్వీయూ రిజిస్ట్రార్, ప్రోగ్రామ్ కన్వీనర్ ఆచార్య ఎం.భూపతి నాయుడు నేటి కాలంలో డేటా సైన్స్ ఆవశ్యకతను గురించి మాట్లాడారు. ఉపాధి ప్రయోజనం కోసం డేటా సైన్స్‌లో గణాంకాల ప్రాముఖ్యత గురించి ప్రోగ్రామ్ ఛైర్ పర్సన్ ,సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పద్మావతి వివరించారు. గణాంకాల విభాగం అధిపతి ఆచార్య సరోజమ్మ ,ఈ ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ,ఆచార్య వెంకటరమణ రెడ్డి,ఆచార్య జయసుబ్బారెడ్డి, ఆచార్య భారతి,ఆచార్య సుగుణమ్మ, రిటైర్డ్ ఆచార్యులు బాలసిద్దముని, వెంకటరమణయ్య, రాజశేఖర్ రెడ్డి, అకడమిక్ కన్సల్టెంట్లు, పరిశోధకులు, విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## భూమి కోసం. భుక్తి కోసం పేదలు విముక్తి కోసం పోరాడిన పార్టీ సిపిఐ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దున్నే వాడికి భూమికోసం ఇండ్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు కోసం - పోరాడింది పోరాడుతున్నది సిపిఐ నేత జె గురువయ్య తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తున్నది సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభ జిల్లా సమితి సభ్యులు రోద్ద గోపి అధ్యక్షతన స్థానిక సిపిఐ ఆఫీస్‌లో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పేదల విముక్తి కోసం అనేక పోరాటాలను సిపిఐ పార్టీ సాధించిందని దున్నేవాడికి భూమికోసం అనేక భూపోరాటాలను చేసి పేదరైతాంగానికి భూములు పంచిన ఘనత సిపిఐ అని ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు కోసం అనేక భూ పోరాటాలు నిర్వహించి శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలలో భూ సమస్యలు ఇంటి సమస్యలు పరిష్కార దిశగా చేపట్టి పేదల సొంత ఇంటి కలను నెరవేర్చిన ఏకైక పార్టీ సిపిఐ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సి. రాజయ్య. ఎం సుబ్రహ్మణ్యం. మాసారపు నరసింహారావు. చంద్రయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాంప్రసాద్ వర్ధంతి వేడుకలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గుడూరు పల్లి నందు బిజెపి నాయకులు సోమవారం డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలోబీజేపీ కార్యకర్త శంకర్ యాదవ్ మాట్లాడుతు ఒకే దేశానికి రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధాన మంత్రు లురెండు జాతీ య పతాకాలు ఉండటాన్ని సహించలేం అని నినాదించిన భరతమాత ముద్దుబిడ్డ డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి మోర్చా జిల్లా అధ్యక్షులు బి నరసింహులురాష్ట్ర మైనారిటీ మోర్చా నాయకులు అయూబ్ ఖాన్ భారత జనతా పార్టీ రూరల్ కార్యకర్తలు కృష్ణ అడ్వకేట్ హరిమునుస్వామి రవి పాల్గొన్నారు.

## విద్యా సామగ్రి పంపిణీ



**ఏర్పేడు మేజర్‌న్యూస్:** మండలం సదా శివపురం గ్రామానికి చెందిన అంజా గోపాల్ రెడ్డి చిన్న కుమారుడు అంజా దామోదరంరెడ్డి కందాడు జడ్పీ. హైస్కూ ల్‌లో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్, ప్యాడ్స్, జామెంట్రీ బాక్స్ మొదలయినవి అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పాఠ శాల ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు సదాశివపురం గ్రామ పెద్దలు అంజా గోపాల్ రెడ్డి, అంజా రాజశేఖర్, అంజా జయప్రియ ,భాస్కర్ రెడ్డి, గోపి రెడ్డి, కుప్పాల వెంకటేష్ ఏర్పేడు మండల సెక్రటరీ. నరసింహారెడ్డి, చంద్ర శేఖర్ రాజు, కోదూరు మని రెడ్డి, కోదూరు రోహిణి కుమార్,రవి రెడ్డి, శంకరయ్య, ఉదయ్ కుమార్, ఉదయ్ రెడ్డి , నవీన్ రెడ్డి, జగదీష్ రెడ్డి,కేశవులు రెడ్డి, మునీంద్రా రెడ్డి,బత్తి రెడ్డి, అంజా సుబ్రహ్మణ్యం,అంగడి బాబు రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో మాజీ ఎమ్మెల్యే పీఏ బాగోతం




(మొదటిపేజీ తరువాయి)

కలిగిన ధనవంతులకు. వైయస్సార్ పార్టీ నాయకులకు. కార్యకర్తలకు దొంగ పట్టాలు సృష్టించి రాజీవ్ నగర్ లో ఇళ్ల స్థలాలు చూపించడం జరిగింది. పైవన్నీ తెలిసిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తెలిసి తెలియనట్టు వ్యవహరించి ఆయన దగ్గర అందిన గాడికి దోచుకున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రతి డిపార్ట్మెంట్ అధికారులను బ్లాక్ మెయిల్ చేసి అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్ ను బెదిరించి నెలకు 15 లక్షలు ఇవ్వమని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ లో గతంలో పనిచేసిన వీఆర్వో ఆర్ఐ, తహసీల్దార్లను బ్లాక్మెయిల్ చేసి అన్న పుట్టిన రోజు, అయ్య పుట్టినరోజు, అక్క పుట్టిన రోజులు అని చెప్పి విచ్చల విడిగా లక్షలు రూపాయలు దండుకోవడం జరిగింది. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అయితే చెప్పనక్కర్లేదు. ప్రతి మండపం నుండి పీఏ గుణశేఖర్ రెడ్డి చెప్పిన ప్లేస్కి, చెప్పిన దగ్గరకు అమౌంటు తాయిలాలు చేర్చాలి. లేకపోతే దేవస్థానం సంబంధిత మండపంలో పనిచేసే ఉద్యోగులు పని నుండి తొలగింపులు జరిగాయి. కొంతమంది ప్రజా ప్రతినిధులకు, రాజకీయ నాయకులకు, అధికారులకు విందు, బొందులు సప్లై చేసి లక్ష రూపాయల దండు కున్నట్లు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో చర్చించు కుంటున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా. మట్కా, గుట్కా, గంజాయి. అక్రమ రవాణా చేసి పెద్దలు దగ్గర నుండి లక్షల రూపాయలు దండుకోవడం జరిగింది. పై పనికిమాలిన పనులు వలన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తగిన మూల్యం చెల్లించుకోవలసి వచ్చింది. మాజీ ఎమ్మెల్యే అనుచరులు అని చెప్పుకొని తిరిగే పది మంది శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్‌నగర్‌లో వందలాది ఇంటి స్థలాలు. బినామీ పట్టాలు సృష్టించి విక్రయాలు జరిపారు. మొత్తం మీద శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని ఒక రియల్ ఎస్టేట్ నియోజకవర్గంగా మార్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు. స్థానిక ఎమ్మెల్యే గత వైఎస్ఆర్ పార్టీ పరిపాలనలో భూ కబ్జాల్లో అక్రమాలు పేదల భూములు చేర్పులు. మార్పులు. గుట్టలు. చెరువులు కబ్జాలపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షిస్తామని తెలిపారు. గత వైఎస్ఆర్ పార్టీ పరిపాలనలో 500 కోట్లు అవినీతి జరిగిందని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి నుండి అనుచరులు సుమారు 15 మందిని జైలుకు పంపుతామని తెలిపారు. అవినీతిని కక్కిస్తామని పగల్బాలు పలికారు. ఇంత వరకు ఏదీ అమలు కాలేదని నియోజవర్గం ప్రజలు చర్చించు కుంటున్నారు.



# చంద్రగిరి మార్గంలో నలుగురు స్మగ్లర్లు అరెస్టు

**15ఎర్రచందనందుంగలు, కారు స్వాధీనం**
**కారులో అక్రమ రవాణా చేస్తుండగా పట్టుకున్న టాస్క్ ఫోర్స్**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి-శ్రీవారిమెట్టు మార్గంలో నలుగురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేయడంతో పాటు, వారి నుంచి 15 ఎర్రచందనం దుంగలు, రవాణా చేస్తున్న కారును టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్‌హెడ్ ఎల్.సుబ్బరాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా, టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ జె. బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ సి.వినోద్ కుమార్ టీమ్ ఆదివారం రాత్రి భాకరాపేటరేంజిలోని నాగపట్ల అటవీ పరిధిలోని శ్రీవారిమెట్టు నుంచి చంద్రగిరి వెళ్లే మార్గంలో వాహనాల తనిఖీ చేపట్టారు. సోమవారం తెల్లవారుజామున వేగంగా వచ్చిన ఒక కారు పోలీసులను చూసి ఆగిపోయింది. ఇంకా అందులోని వ్యక్తులు కారు దిగి పారిపోవ డానికి ప్రయత్నించారు. వెంటనే టాస్క్ ఫోర్స్ పోలీసులు స్పందించి, వారిని చుట్టుముట్టారు. కారులో చూడగా 15 ఎర్రచందనం దుంగలు కనిపించాయి. పట్టుబడిన వారిని తమిళనాడు వాసులుగా గుర్తించారు. వారిని దుంగలతో సహ తిరుపతిలోని టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




# తిరుపతిలో ఇష్టారాజ్యంగా లింగ నిర్ధారణ పరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

చెలగాటమాడుతున్నాయి నిబంధనలకు విరుద్ధంగా వాళ్ళు అక్రమాలకు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజల్లుతున్నాయి. హాస్పటల్లో డాక్టర్లు వేసిందే బిల్లు ...కట్టవలసిందే సొమ్ము అనే విధంగా ఇష్టా రాజ్యాంగ ప్రజల రక్తాన్ని తాగుతున్నారు, ఇదంతా తెలిసి కూడా జిల్లా అధికారులు ఏమాత్రం వారిపై చర్యలు తీసుకోలేదు దీనికి ఉదాహరణ సంఘటనే సోమవారం తిరుపతిలో సంచరించుకుంది. తిరుపతి త్యాగ రాజ్ నగర్ పాత మెటర్నిటీ హాస్పిటల్




రోడ్ నందు కల శ్రీసాయి సర్జికల్ మెటర్నిటీ హాస్పిటల్ నందు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించ బడుతున్నదని ఫిర్యాదులు రావడంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ఆదేశాల మేరకు ఇంఛార్జ్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఛత్ర ప్రకాష్ రెడ్డి డెమో సెక్షన్ నుండి బాబు నెహ్రూ రెడ్డి, కిరణ్ కుమార్ డెమో అధికారులు తనిఖీ చేయడం జరిగింది. ఎంక్వయిరిలో కొంత మంది ప్రైవేటు ప్రాక్టీషనర్స్ ఈ హాస్పిటల్‌కు చిత్తూరు తమిళ నాడు ఇతర ప్రాంతాల నుండి లింగ నిర్ధారణ పరీక్షలకు గర్భిణీ స్త్రీల ను రెఫర్ చేస్తున్నారని తెలిసింది. స్కాన్ సెంటర్ నందు డాక్టర్ ఇ కిరణ్ కుమార్ హాస్పిటల్ ఎమ్‌డి జిల్లా అధికారులు తనిఖీ కి రాగా తలుపు తెరవకుండా లోపల విషయాలను మేనేజ్ చేయడానికి ప్రయత్నించడం జరిగింది. ఎంక్వయిరిలో క్లారా అనే ఎటువంటి వైద్య విద్యను అభ్యసించని ప్రైవేటు ప్రాక్టీషనర్ ఈ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలియజేసాడు. ఈ హాస్పిటల్‌లో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న క్లారా అనే ప్రైవేటు ప్రాక్టీషనర్‌తో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఫోన్ లో మాట్లాడ గా కొంత మంది ప్రైవేటు ప్రాక్టీషనర్లు తనపై ఒత్తిడి చేసి ప్రలోభ పెట్టడం వలన కుటుంబ అవసరాల కొరకు లింగ నిర్ధారణ



పరీక్షలు చేస్తున్నట్లు ఒప్పుకున్నది. ఈ హాస్పిటల్‌ను అధికారులు సీజ్ చేయడం జరిగింది. త్వరలోనే మిగిలిన ప్రైవేటు ప్రాక్టీషనర్ల పైన కూడా ఎంక్వయిరి మొదలవుతుందని జిల్లా అధికారులు తెలయజేసారు. ఇలాంటివి తిరుపతి ఉమ్మడి జిల్లాల్లో ఎన్నో ఉన్నాయి అన్ని తెలిసిన అధికారులు తమకేమీ పట్టనట్టు ఎవరి మీద చర్యలు తీసుకోకుండా లోలోపల పలు లావాదేవిలకు కుమ్మక్కై ముడుపులు తీసుకుంటూ ఎవరికి ఏమి తెలియనట్టు గుట్టుచప్పుడు కాకుండా యదేచ్చగా సాగుతున్నాయి.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుకు ముక్కంటి తీర్థ ప్రసాదాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడును సోమవారం టీడీపీ నాయకులు శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్యనాయుడు, టిడిపి యువ నేత మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నాగమల్లి దుర్గా ప్రసాద్ విజయవాడలోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రిని ఘనగా సత్కరించి ముక్కంటి తీర్థ ప్రసాదాలను ప్రసాదాలను అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రితో చర్చించారు.



# పాలిటెక్నికల్ కోర్సుల అడ్మిషన్ల కోసం కొనసాగుతున్న కౌన్సెలింగ్



**సత్యవేడు మేజర్‌న్యూస్:** సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో పాలిటెక్నికల్ కోర్సుల అడ్మిషన్కు సంబంధించి పాలీసెట్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి ఆధ్వర్యంలో ప్రధాన పరిశీలన అధికారిని రిజ్వాన్, పరిశీలనాధికారి జోష్నా,బీసీ సంక్షేమ వసతి గృహాధికారి గంగాధర్ బృందం కౌన్సిలింగ్ చేస్తున్నారు. ఈనేపథ్యంలో పాలీసెట్ ప్రవేశ పరీక్షల్లో ర్యాంక్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం,ఆధార్ కార్డు,పదవ తరగతి మార్క్ లిస్ట్, కౌన్సిలింగ్ ఫీజు చెల్లింపు రసీదు వంటివి పరిశీలించి వెబ్ ఆప్షన్లో ఆప్షన్ కూడా నమోదు చేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం 32001 నుంచి 50000 వరకు ర్యాంకు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లో పరిశీలన జరుగుతోంది. పలు ప్రాంతాల నుంచి పలువురు విద్యార్థులు అధికారులు నిర్వహిస్తున్న కౌన్సిలింగ్కు హాజరయ్యారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటలకు సర్టిఫికెట్ల పరిశీలన కొనసాగుతోంది. తొలిసారిగా కౌన్సిలింగ్ కేంద్రాన్ని సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలకు కేటాయించారు.

# విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా జగదీష్ రెడ్డి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర వైకాపా పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గంగాధర నెల్లూరు నియోజకవర్గం మండల వైకాపా విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా ఎస్ జగదీష్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు అందినట్లు విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు జగదీష్ రెడ్డి తెలిపారు. తనకు మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడుగా నియమితులు కావడానికి కారకులైన రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ విజయానికి కృషి చేయనున్నట్లు తెలియజేశారు.

# ఘనంగా శ్యాంమ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం బిజెపి కార్యాలయంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ ఆధునిక హిందుత్వ మరియు హిందూ జాతీయ వాదాన్ని ప్రగాడంగా విశ్వసించారు. హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాంప్రసాద్ ముఖర్జీ గారు 1951 లో భారతీయ జన్ సంఘ్ ని స్థాపించి, దేశంలో తొలి హిందూ వాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందాడు. స్వాతంత్రానికి ముందు మధ్యంతర ప్రభుత్వంలో పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేశారు. ఈయన లోక్ సభ లో పరిశ్రమల మరియు సరఫరాల మొట్ట మొదటి కేంద్ర మంత్రివర్యులు మరియు ఆర్థిక మంత్రివర్యులుగా కూడా పనిచేశారు. ముఖర్జీ ముస్లింలకు వ్యతిరేకులు కాకపోయినప్పటికిని మహమ్మద్ అలీ జిన్నా యొక్క ముస్లిం లీగ్ ద్విజాతి సిద్ధాంతం ప్రకారం పాకిస్తాన్ విభజనను వ్యతిరేకించి హిందూ రాజకీయ నాయకుల పంథాను అనుసరించాడు. 1960-70 దశకాలలో భారతీయ జన్ సంగ్ పార్టీకి ఆ తదనంతరం భారతీయ జనతా పార్టీకి తోడ్పడిన శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి గారికి శ్రీ శ్యాంప్రసాద్ ముఖర్జీ గారు మంచి మార్గ నిర్దేశం చేశారు. 2015 లో భారత ప్రభుత్వం శ్యాం ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ ను ప్రారంభించింది. దీని లక్ష్యం 300 రూర్బన్ ప్రాంతాలను పట్టణ కేంద్రాలుగా తీర్చిదిద్ది, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం. దీనిని శ్రీ నరేంద్ర మోడీ గారు ప్రారంభించారు. ఒక దేశం, ఒకే రాజ్యాంగం ఉండాలని మొదటి నుంచి గళం విప్పిన మహోన్నతమైన నాయకుడు, కాశ్మీర్ కు ముందుగా గుర్తించి 370 ఆర్టికల్ సరి అయినది కాదని పిలుపునివ్వడం జరిగింది. నాడు ఆయన కలలు కనిన భారత సంరక్షణను, అభివృద్ధిని నేడు భారతీయ జనతా పార్టీ సాకారం చేస్తున్నది. భారతీయ జనతా పార్టీ భారతదేశాన్ని సర్వ రంగ సమగ్ర అభివృద్ధిని సాధించడం కొరకు, శ్రీ నరేంద్ర మోడీ నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమమునకు మండల అధ్యక్షుడు దేవలరాజు కుమార్, బిజెపి నాయకులు, కోదండ మొదలియార్, ప్రసాద్ యాదవ్, మధు ప్రభాకర్, సుమతి, భూపతి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఘనంగా శ్యామ ప్రసాద్ వర్ధంతి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి శ్రీ రామ్ నగర్ కాలనీ పోలింగ్ బూత్ లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిక ఉమ ఆధ్వర్యంలో జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప విచ్చేసి దివంగత శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి, 107, 109,110 పోలింగ్ బూత్ అధ్యక్షులు, బిజెపి, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి కండ్రిగ ఉమా, చంద్రప్ప మాట్లాడుతూ ఒకే దేశం - ఒకే రాజ్యాంగం అని ఆయన సిద్ధాంతం భారతదేశ ఐక్యత మరియు సమగ్రతకు పునాది అని ముఖర్జీ ఉన్నత భావాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమా సింగ్, ప్రియాంక, అరుణ, జ్యోతి,లత, నిరోషా, వార్డు ప్రజలు పాల్గొన్నారు.





# ఏఐసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలసమావేశానికి వెళ్లిన పార్టీ శ్రేణులు...

సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తిలో ఆర్జిఆర్ కళ్యాణమండపంలో ఏఐసిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆధ్వర్యంలో జరిగే సర్వసభ్య సమావేశానికి సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ మావుడూరు వెంకటాచలపతి ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మావుడూరు వెంకటాచలపతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ని ప్రజా సమస్యల పై పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. సూళ్లూరుపేట నియోజిక ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగిన కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని తెలియజేశారు. మండల, నియోజకవర్గ,జిల్లా కమిటీలు, నాయకులు ప్రతి ఒక్కరు సమావేశంలో పాల్గొని మన కన్ను సమస్యలను అదిష్టానం దృష్టికి తీసుకు పోవాలని అన్నారు. గత ప్రభుత్వం పాలనలో ప్రజలకు న్యాయం జరుగలేదని జరిగిన ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి అధికారమిస్తే. రాష్ట్రంలో గందర గోళం నెలకొంది అంతే కాకుండ ఇచ్చిన హామీలు నెర వేర్చక పోగా ప్రజలకు అంతా ఇచ్చే శాం అని చెప్ప కొవడం సిగ్గు చేటన్నారు... రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలన్నారు . కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవదానం, తడ మండల అంబాకం అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కుమార్ రెడ్డి, ఓసిబి అధ్యక్షులు



# అరుంధతి వాడతోపాటు ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇంటి స్థలాలు కేటాయించాలి

**నగరి, మేజర్ న్యూస్:** విజయపురం మండలంలోని పేదలకు అందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని పాతర్కాడు వారికి ఇంటి స్థలాలు ఇప్పించాలని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ నాయకులు రాధ ,కవిత అధ్యక్షతన విజయపురం మండలంలోని సచివాలయం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడుతూ ఈరోజు విజయపురం మండలంలో ఉన్న పేదల ప్రజలకి ఎస్సీ ఎస్టీ బీసీలకు అర్హులైన పేదలకు అందరికీ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన విధంగా మూడు సెంట్లు ఇంటి స్థలాల కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో పాతర్కాడు ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇంటి స్థలాలను ఇవ్వాలని కోరుతూ 2023లో పెద్ద ఎత్తున పోరాటం చేయడం జరిగింది. అప్పట్లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నగరి ఆర్డీవో కార్యాలయం దగ్గర 7 రోజులు రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగింది. ఆ సందర్భంగా అప్పుడున్న ఆర్డీవో మరియు ఎమ్మార్వో కచ్చితంగా మీకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ అప్పుడున్న ప్రభుత్వం స్పందించలేదు. 2023 లోనే కోసల నగరం సచివాలయంలో ఆన్లైన్లో కూడా పెట్టించడం కానీ వారికి న్యాయం జరగలేదు. ఇప్పుడైనా అధికారులు స్పందించి ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇంటి స్థలాల్లో కేటాయించాలని డిమాండ్ చేశారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి నాయకులు అందరూ వారు చేయి పోరాటానికి మద్దతు ఇచ్చారు. ఈరోజు వాళ్ళు అధికారంలో ఉన్నందున స్థానిక ఎమ్మెల్యే కూడా వారికి న్యాయం చేయాలని సిపిఐ పార్టీగా కోరుతున్నాము. అర్హులు అందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాము. విజయపురం మండలంలో ఉన్న రెవెన్యూ అధికారులు స్పందించి మేము ఇచ్చిన అర్జీలపై సర్వే చేసి అందరికీ మూడు సెంట్లు భూమి కేటాయించి, వారికి ఇంటి పట్టాలి ఇచ్చి ఇల్లు నిర్మించడానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అధికారులు అర్హులు అయిన వారిని గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిరసన అనంతరం సచివాలయం అడ్మిన్ ఆయన సురేంద్ర వినతి పత్రంతోపాటు అర్హులైన వారికి ఇంటి స్థలాల కోసం వ్యక్తిగత అర్జీలు ఇవ్వడం జరిగింది, అందరినీ రెండు రోజుల్లో ఆన్లైన్లో పెట్టాలని కోరడం జరిగింది ఆయన కూడా సానుకూలంగా స్పందించి పెట్టిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగిరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య. సిపిఐ పార్టీ మండల నాయకులు రవి యేసు పాదం, మహేంద్ర, యేసయ్య గ్రామ కమిటీ నాయకులు రాజ,బాల సుబ్రహ్మణ్యం, మహిళా సంఘం నాయకులు రాధా భూదేవి ఝాన్సీ కవిత మధు మౌనిక మురుగమ్మ వీణా ఈశ్వరి,కళా, రేఖ ప్రభ లావణ్య హేమావతి మహిళలు పాల్గొన్నారు.

# యువత పోరు కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి జిల్లా నాయకులు

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ మంత్రి వర్యులు డా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దరెడ్డి మిథున్ రెడ్డి వారి ఆదేశాల మేరకు విద్యార్థులకు, నిరుద్యోగులకు జరిగిన యువత పోరులో భాగంగా. ఈ రోజు చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్ కి వినతి పత్రం సమర్పిస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన విభాగం రాయలసీమ కోఆర్డినేటర్ హేమంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి చంగా రెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్, చిత్తూరు జిల్లా స్పోక్స్ పర్సన్ రాజశేఖర్ రెడ్డి, ఐటీ విభాగం అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి , యువజన విభాగం నాయకులు బావాజీ, నాగేంద్ర, మల్లికార్జున, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.





## యానాది విద్యార్థులకు విద్యా ఉపయోగకర వస్తువులు పంపిణీ

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** చౌడేపల్లి పరిధిలోని గోసల కురపల్లిలో గల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న యానాది పిల్లలకు దాత దుస్తులు ,బకెట్లు ,ఇతరత్రా వస్తువులతోపాటు విద్యాభ్యాసమల వస్తువుల సైతం అందించారు. సోమవారం స్థానిక పాఠశాలలో బాలసముద్రము కు చెందిన సుజన్ రాజు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. పట్టణంలోని యానాది కాలనీకి చెందిన గురువారం రెడ్డప్ప అనే అతను గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇటీవల మృతిచెందాడు .అతనికి ఐదు మంది పిల్లలు ఉన్నారు. వారందరికీ చౌడేపల్లి కి చెందిన డాక్టర్ మహేష్ అధికారుల సహకారంతో ఆధార్ కార్డు, పుట్టిన ధ్రువీకరణ పత్రాలను అందించాడు. అదేవిధంగా యానాది పిల్లలందరికీ దాతల సహకారంతో యానాదులకు అండగా నిలిచాడు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగేశ్వరరావు, పాముల హరి ,ప్రభాకర్, అర్జున్ రాజు ,భార్గవ్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రత్నమ్మ, ఉపాధ్యాయులు నాగరాజా, ఈశ్వరయ్య, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి దేవస్థానం నంది సేవకు దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులుకు ఆహ్వానం

**తొట్టంబేడు మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం చిన్నసింగమాల గ్రామంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం సహాయ సహకారంతో సోమవారం శ్రీవీరభద్ర స్వామి తొలి ఏకాదశి మహోత్సవం నంది సేవ కార్యక్రమానికి ఆహ్వానం పత్రికను వీరభద్రస్వామి ఆలయ కమిటి సభ్యులు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుకి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరభద్రస్వామి ఆలయ కమిటి సభ్యులు కమలనాథ్,కుమారస్వామి, ఓంకార్, ప్రసాద్, గుర్రప్ప, శ్రీ వీరభద్రస్వామి యువజన సంఘం,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ వి యు డిగ్రీ పరీక్షా ఫలితాలలో ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల జయకేతనం

**పలమనేరు మేజర్ న్యూస్:** గంగవరం మండలంలోని సాయి నగర్ నందు ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు సోమవారం వెలువడిన శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటి మూడవ సెమిస్టర్ పరీక్షా ఫలితాల నందు పలమనేరు పట్టణంలో అత్యధిక మార్కులు సాధించారు. బీకాం (సి ఏ) నందు ఎస్. హుజైఫా సుల్తానా (9.30) యు . నజీరా (9.17), ఎస్..ఐమాన్ ఫాతీమా (9.13, ) బి సి ఎ, నందు ఏ. హిమ బిందు (9.10,) ఎన్. లయ (8.95) ఎస్. అర్షియా సుల్తాన( 8.82) బి బి ఏ, నందు ఎస్. హరిక్రిష్ణ (8.68) పి. హారతి (8.11) కే. కావ్య శ్రీ (8.07) బి ఎస్ సి, నందు పి.మేనక (8.50) కే.శైలజ ( 8.23) కే.మేనక( 8.20) జిపిఏ,లతో పలమనేరు పట్టణంలోనే అత్యుత్తమ ఫలితాలను సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మార్కుల సాధనకు కారణమైన అధ్యాపక బృందాన్ని ఎం.వీ. ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి సుధ, కరెస్పాండెంట్ ఎం.వీ. ఆర్ రెడ్డి, అభినందించారు.



V SHAISTHA ANJUM B.COM 9.07



P BHAVITHA B.COM 9.07



S SRAVYA BCA 9.38



S SHARIKA AFRI BCA 9.45



S MOUNIKA BCA 9.47

## వెటర్నరీ కళాశాల ప్రిన్సిపాల్ను పదవి నుండి తొలగించాలి

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ కళాశాలలో డైరీ టెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ రవి వర్మ పై కుల వివక్షకు పాల్పడ్డ కళాశాల ప్రిన్సిపాల్ ను ఆ పదవి నుండి తొలగించాలని, అతని పై ఎస్సీ ఎస్టీ ఐత్యాచార నిరోధక చట్టం ప్రకారం కేసు పెట్టి అరెస్టు చేయాలని ఐడీజేఎన్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు డి.కిరణ్ డిమాండ్ చేశారు. ఐడిజేఎన్ నాయకులతో కలసి శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ కళాశాల వద్ద కులవివక్షతకు గురైన అసిస్టెంట్ ప్రొఫెసర్ ను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఐడీజేఎన్ అధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ రాజ్యాంగ లిలువలకు నిలయాలుగా వెలుసిల్లాల్సిన విశ్వ విద్యాలయాలు, కుల వివక్షకు కేంద్రాలుగా మారడం తీవ్రమైన విషయంగా పరిగణించాలన్నారు. కళాశాలలో ఎటువంటి సమస్యలు వచ్చిన పరిష్కరించాల్సిన ప్రిన్సిపాల్, తానే తన సహచర అసిస్టెంట్ ప్రొఫెసర్ దళిత కులానికి చెందిన వాడని వివక్షత చూపడం సరైనది కాదన్నారు. దళిత ప్రొఫెసర్ అతను సెలవులో ఉన్న సమయంలో కక్షగట్టి, అతని రూములోని మిషన్ల ,కుర్చీలు, ఫైల్స్, వస్తువులను తొలగించి అతనినీ అవమానించడం బాధాకరమన్నారు. ఇది చూసి విస్మయం చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ నేల మీద కూర్చొని విధులు నిర్వహించాల్సిన దారుణమైన పరిస్థితి దాపురించిందన్నారు. రాజ్యాంగ ఉల్లంఘునకు పాల్పడిన ప్రిన్సిపాల్ పై (వీసీ)వైస్ చాన్సలర్ తక్షణం స్పందించి అతనిని ప్రిన్సిపాల్ పదవి నుంచి తొలగించాలని, అతని మీద ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే రాష్ట్ర



ఐడీజేఎన్ నాయకత్వం సహకారంతో దళిత సంఘ నాయకులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేపడుతామని హెచ్చరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ కు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఐడిజెఎన్ రాయలసీమ ఆర్గనైజ్ సెక్రెటరీ హరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ యొక్క సమస్యపై పోరాటంకి తీసుకెళ్తామని డిమాండ్ చేస్తుదన్నారు. కళాశాలలో ఇటువంటి ఘటనలు పునరావతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వివక్షతపై ప్రజాసంఘాలు ప్రజాస్వామిక వాదులు దళిత సంఘాలు సంయుక్తుగా పోరాటం చేస్తాయన్నారు. గతంలో ఎస్ వి యూనివర్సిటీ లో కూడా ఇటువంటి ఘటనలే జరిగినప్పుడు వీటిని వ్యతిరేకించామన్నారు.

## జీవనోపాధి లేక అటవీ ప్రాంతంల గిరిజనులు ఆందోళన

**కే వి బి పురం మేజర్ న్యూస్:** ఆదివాసీల ప్రధాన జీవనాధారం కొండ ప్రాంతాల్లో దొరికే బాదం బంక, తేనె, ఈతాకులు వీటిపై ఎక్కువ ఆశలు పెట్టుకుని జీవనం సాగిస్తుంటారు. గిరిజనులు నమ్ముకునే ఈతకు బాదం బంక కష్టపడి తీస్తున్న వాటికి ప్రభుత్వం నుండి ఎటువంటి ప్రోత్సాహం లేకపోవడంతో ప్రతి ఏటా దళారుల బారిన పడి తీవ్రంగా నష్టపోతున్నారు వారు కష్టపడినందుకు మద్దతు ధర దొరకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారు వీటిని దృష్టిలో ఉంచుకుని వన సంరక్షణ సమితి వారు 2002లో ప్రతి గిరిజన కాలనీలోనూ భవనాలు ఏర్పాటు చేసి గిరిజనులు కొండ నుండి తీస్తున్న వనమూలికలను వీరే కొనుగోలు చేసుకుని వారికి వాటికి సరిపడా నగదును అందజేసేవారు రాను రాను కొనుగోలు చేయడం ఆపడంతో గిరిజనులకు బతుకు జీవనం భారంగా మారడంతో గిరిజన కుటుంబాలు కొండ ప్రాంతాలలో ఉన్న ఈత ఆకును కోసుకొని వచ్చి చీపుర తయారుచేసి వెక్కిరించేవారు అయితే ఇప్పుడు పెట్టేందుకు డబ్బు లేకపోవడంతో మధ్య దళారులకు 100 పుల్లలు పది రూపాయల లెక్కన అమ్ముతున్నారు ఇలా చేయడం వలన వారు తీవ్రంగా నష్టపోతూ మధ్యవర్తులు మంచి లాభాన్ని చూస్తున్నారు.



వగత్తూరు గిరిజన కాలనీలో నివాసముంటున్న నాగూరయ్య మాట్లాడుతూ ప్రభుత్వం మాకు ఏమి సహాయం అందించడం లేదు మేము అడవిని నమ్ముకుని జీవిస్తున్నాము అడవిలో దొరికే బోరు, బంక తేనె, యాపగింజలు, నెల్లి కాయ మారేడు చెక్క వీటన్నిటిని మేము సేహరించి వన సంక్షేమ శాఖ వారికి అందజేసే వాళ్ళము వారు దానికి సరిపడా డబ్బులను అందజేసేవారు అయితే 2012 నుండి కొనక పోవడంతో జీవనోపాధి కోల్పోయి ఈతాకు కోసుకుంటూ మధ్య దళారులు ఇస్తున్న డబ్బులతో జీవితాన్ని గడుపుతున్నాము వాపోయారు. ఉపాధి పనులు మాకు చూపించడం లేదు మా గిరిజన కాలనీ ఉన్న 30 కుటుంబాలు నివాసముంటున్నాము కొండల్లో దొరికే ఈ తాకుపైనే నమ్ముకొని జీవనం సాగిస్తున్నాము అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాకు న్యాయం చేయాలని కోరుకుంటున్నాను.



## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** జనసంగ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ కేంద్ర మంత్రి శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయమని బి జె పి చిత్తూరు సెంట్రల్ మండల అధ్యక్షులు జి. షణ్ముగం తెలిపారు. సోమవారం ఉదయం చిత్తూరు గాంధీ విగ్రహం ఎదుట బి జె పి చిత్తూరు సెంట్రల్ మండల అధ్యక్షులు జి. షణ్ముగం ఆధ్వర్యంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దివంగత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో భారతదేశపు మొదటి పరిశ్రమ సరఫరా మంత్రిగా పరిశ్రమల మంత్రిగా పనిచేశారు. కాశ్మీర్లో ఆర్టికల్ 370 ని రద్దు చేయాలని పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, బిజెపి చందు, రామభద్ర, గోకుల్ యాదవ్, వేణుగోపాల్,సత్య జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** జనసంగ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ కేంద్ర మంత్రి శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయమని బి జె పి చిత్తూరు సెంట్రల్ మండల అధ్యక్షులు జి. షణ్ముగం తెలిపారు. సోమవారం ఉదయం చిత్తూరు గాంధీ విగ్రహం ఎదుట బిజెపి చిత్తూరు సెంట్రల్ మండల అధ్యక్షులు జి. షణ్ముగం ఆధ్వర్యంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దివంగత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో భారతదేశపు మొదటి పరిశ్రమ సరఫరా మంత్రిగా పరిశ్రమల మంత్రి గా పనిచేశారు. కాశ్మీర్లో ఆర్టికల్ 370 ని రద్దు చేయాలని పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, బిజెపి చందు, రామభద్ర, గోకుల్ యాదవ్, వేణుగోపాల్,సత్య జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

